Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

ఓ లక్ష్యం మార్గాన్ని సూచిస్తుంది
నమ్మిన సిద్ధాంతం కోసం
కఠోర దీక్ష చేయాలి....



# కృషివలుడు

## గంగాపురం కిషన్ రెడ్డి



సర్గారి జీవేందర్ రెడ్డి

ప్రత్యేక సంచిక

SANDESH PLUS

www.Sandeshtv.in

## మనసు నవనీతం.. మెదడు పాదరసం...

# అనితర సాధ్యమైన రాజకీయం



తెలుగు నేల నుంచి ఎందరో దిగ్గజ రాజకీయ నేతలు వచ్చారు. ముఖ్యమంత్రులయ్యారు. గవర్నర్లు అయ్యారు. రాష్ట్రపతులయ్యారు. ఉపరాష్ట్రపతులయ్యారు. కేంద్ర మంత్రులుగా వెలిగారు. ఒక్కొక్కరిదీ ఒక్కో శైలి. ఒక్కొక్కరిదీ ఒక్కో దారి.80లకు ముందున్న ఉద్ధండుల గురించి చదువుకుని తెలుసుకోవడమే కానీ చూసింది లేదు. ఆ తర్వాత ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిని చూడగలిగాను. వారి ఆలోచనా తీరును గమనించగలిగాను కూడా. నేను చూసిన నాకు తెలిసిన రాజకీయ నాయకుల్లో ప్రస్తుత కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డిది విలక్షణ శైలి. ఆయన ప్రాతినిథ్యం వహించిన బిజెపిలోనే వెంకయ్యనాయుడు, వివి రామారావు, విద్యాసాగరరావు, నరేంద్ర,బండారు దత్తాత్రేయలనీ చూశాను. వీరందరిదీ కూడా ఎవరి శైలి వారిదే. బిజెపిలోని ఈ దిగ్గజ నేతలందరి మన్ననలు అభిమానం సంపాదించిన నాయకుడిగా కిషన్ రెడ్డిది ప్రత్యేక రాజకీయ బాణీ.సాధారణ కార్యకర్తగా ఉన్నప్పుడు ఎంత నిరాడంబరతో కేంద్ర మంత్రి పదవి వచ్చి వరించినా అంతే సింపుల్. గొప్పలు లేవు. డాబులు లేవు. దర్పాలు లేవు. ఆర్భాటాలు లేవు. పార్టీ అధ్యక్షుడిగా ఉండి పార్టీ కార్యాలయంలో కుర్చీలు వేసిన రాజకీయ నాయకుడు మన దేశం మొత్తంలోనే కిషన్ రెడ్డి ఒక్కరే.రాజకీయ పార్టీల మధ్య ఘర్షణ వాతావరణాలు పెరిగిపోతోన్న కాలంలో ఓ జాతీయ పార్టీకి రాష్ట్ర శాఖ అధ్యక్షుడిగా వ్యవహరించిన కిషన్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థులపై ఏనాడూ పల్లెత్తు మాట అనలేదు. ఎవ్వరిపైనా నిరాధార ఆరోపణ చేయడం చూడలేదు. వినలేదు. ఎవరిపైనా వ్యక్తిగత దూషణలు లేవు. ప్రత్యర్థి పార్టీల్లోనూ హుందాగా నిజాయితీగా వ్యవహరించే నాయకులు కనిపిస్తే ఎంతో ఆప్యాయంగా పలకరిస్తారు కిషన్ రెడ్డి. మూడు సార్లు ఎమ్మెల్యే రెండుసార్లు ఎంపీ అయిన కిషన్ రెడ్డికి ఇంత వరకు రాజకీయ శత్రువులే లేరు. అజాత శత్రువైన అటల్ బిహారీ వాజ్ పేయ్ నాయకత్వంలో పనిచేయడం వల్లనో ఏమో కానీ ఆ లక్షణం కిషన్ రెడ్డికి కూడా అబ్బి ఉండచ్చనిపిస్తుంది. కేంద్ర మంత్రి కాగానే మీరు గొప్ప పదవి సాధించారు కంగ్రాట్స్ అని ఎవరైనా అంటే వెన్నెల్లా చిరునవ్వు నవ్వేసి ఇందులో నా గొప్పతనం ఏముంది? ప్రజలు ఆశీర్వదించి గెలిపించారు. మా పార్టీ అధినాయకత్వం నాకు పదవిని ఇచ్చి వెన్ను తట్టింది. నాకు అప్పగించిన బాధ్యతను నిర్వర్తించడమే నా పని అని చాలా నిరాడంబరంగా చెప్పారు కిషన్ రెడ్డి. మీ విజయ రహస్యం ఏంటని మీడియా మిత్రులు అడిగితే.. విజయాలు లేవు రహస్యాలు లేవు..నా బాల్యం నుంచి బిజెపిలో అతిరథ మహారథులైన నేతలంతా నన్ను ప్రోత్సహించారు. నా వేలు పట్టుకుని నన్ను రాజకీయ బాటలో నడిపించారు. రాజకీయ నాయకులు ఎలాంటి తప్పు చేయకూడదో..ఎలా ఉండకూడదో నేర్పారు. అటువంటి గురువుల పర్యవేక్షణలో ఎదిగాను తప్ప ఇందులోనా గొప్పతనం ఏమీ లేదని మోడెస్టీగా అంటారు.రాజకీయ ప్రత్యర్థులను బండ బూతులు తిట్టడం ఒక ఫ్యాషన్ అయిపోయిన రోజులివి. ఈ రోజుల్లోనూ కిషన్ రెడ్డి కణ్వ మహర్షిలా ప్రశాంతంగా ఉండడం ఓ అద్భుతమే అని రాజకీయ పండితులే అంటారు.హిమాయత్ నగర్ ఎమ్మెల్యేగా గెలిచిన క్షణం నుంచి ఇపుడు సికింద్రాబాద్ ఎంపీగా రెండో సారి గెలిచి నరేంద్ర మోదీ మంత్రి వర్గంలో మరోసారి పదవి దక్కించుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఓటరుకు ఒక్క రూపాయి ఇవ్వని ఏకైక రాజకీయ నాయకుడు కిషన్ రెడ్డే. ఆయనతో పైరవీలు కుదరవు కాబట్టి మీడియా ప్రతినిథులు కూడా ఆయనతో ఎంతవరకు ఉండాలో అంత వరకే ఉంటారు.ఎంపీటీసీ ఎన్నికల్లో గెలవడం కోసమే కోట్లు కుమ్మరించే నేతలున్న రోజుల్లో ప్రజల అభిమానమే పెట్టుబడిగా ఎన్నికలు గెలవడం ఈజీయే అని చాటి చెప్పిన కిషన్ రెడ్డి భావి తరాలకే కాదు నేటి రాజకీయ నాయకులకు కూడా ఆదర్శమే. ఆయనలా ప్రతీ ఒక్కరూ ఓట్లకు డబ్బులు ఇవ్వకుండా ఉంటే దేశంలో ఎన్నికలు ఇంత కాస్ట్ లీ కావు. అందుకే ఆయన రాజకీయాల్లో అరుదైన స్వాతి ముత్యం అనిపిస్తుంది నాకు. ఆయన జాతీయ స్థాయిలో మరిన్ని ఉన్నత పదవులు పొంది దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ...!



**అనిల్ కుమార్ కుంట....**
**సందేశ్ మీడియా...**

STV SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



# చిరునవ్వే ఆభరణం
# చిత్తశుద్ధే ఆయుధం



**నిజాయితీగా నిరాడంబరంగా నలుగున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానం**
**సామాన్య కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన కిషన్ రెడ్డి**

గంగాపురం కిషన్ రెడ్డి అరవై ఏళ్ల జీవితంలో 47 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతూ వచ్చారు కిషన్ రెడ్డి. అంటే 13 ఏళ్ల వయసులో అందరూ ఆడుతూ పాడుతూ చదువుకునే ప్రాయంలోనే కిషన్ రెడ్డి చుట్టూరా ఉన్న సమాజాన్నీ.. భారత రాజకీయాలను అర్థం చేసుకోవడం మొదలు పెట్టారు. నరేంద్ర మోదీ హ్యాట్రిక్ ప్రధానిగా ప్రమాణ స్వీకరం చేసిన ప్రభుత్వంలో వరుసగా రెండో సారి కేంద్ర కేబినెట్ లో మంత్రి పదవిని దక్కించుకున్నారు కిషన్ రెడ్డి. సామాన్య కార్యకర్తగా రాజకీయాలు మొదలు పెట్టి ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఉన్నత శిఖరాన్ని అధిరోహించారు. అది అంత ఈజీగా సాధ్యం కాలేదు. ఒక్కో ఇటుక పేర్చుకుంటూ ఉజ్వల భవితను నిర్మించుకుంటూ పోయారు. ఇపుడది దుర్భేధ్యమైన మహాదుర్గం అయ్యింది.



ఈ విజయ ప్రస్థానంలో ప్రత్యేకించి గాడ్ ఫాదర్స్ అంటూ ఎవరూ లేరు. కాకపోతే ఆయన లోని చిత్తశుద్ధి, నిజాయితీ, తిరుగులేని క్రమశిక్షణ,సమయ పాలన మెచ్చి అగ్ర నేతలు ఆయన్ను ఒక్కో మెట్టు పైకి చేయిందిస్తూ వచ్చారు. కఠోర సాధన, కఠిన పరిశ్రమ -అది కూడా మొహంపై చిరునవ్వు చెదరకుండానే. వీటన్నింటినీ మించి దశాబ్ధాల ప్రస్థానంలో ఒక్కటంటే ఒక్క రాజకీయ వివాదం కానీ.. అవినీతి ఆరోపణ కానీ..ఇతరత్రా మచ్చలు కానీ లేకుండా హుందాగా రాజకీయాలు చేశారు కాబట్టే కిషన్ రెడ్డి ని ఆయన రాజకీయ ప్రత్యర్థులు సైతం అభిమానిస్తారు. గౌరవిస్తారు.



## సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి

# హస్తినలో వెలుగుతున్న నేత




## ఎంత ఎత్తు ఎదిగినా మూలాలు మర్చిపోని నిరాడంబర నాయకుడు

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపురం గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు కిషన్ రెడ్డి. నాన్న స్వామి రెడ్డి, అమ్మ ఆండాళమ్మ ల పెంపకంలో అణువణువూ నిజాయితీ నింపుకుంటూ ఎదిగారు. బాల్యం నుంచే విలువలను వంట బట్టించుకున్నారు. తండ్రి రైతు కావడంతో మట్టి పరిమళం విలువ ఏంటో ముక్కుపచ్చలారని బాల్యంలోనే గ్రహించారు కిషన్ రెడ్డి. దాన్ని ఏ నాడూ మర్చిపోలేదు. ఇప్పటికీ రైతులన్నా వ్యవసాయం అన్నా ప్రకృతి అన్నా పంటచేలన్నా.. పశు పక్ష్యాదులన్నా వల్లమాలిన మమకారం. అందుకే ప్రజాప్రతినిధిగా ఆయన రైతు సమస్యలపై సానుకూలంగా స్పందిస్తారు. ఆయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల తరపున గళం విప్పుతూనే వచ్చారు. బాల్యంలోనే ఆరెస్సెస్ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులయ్యారు. చదువుకునే రోజుల నుంచే హిందూ ధర్మం, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మాల పట్ల గౌరవం పెంచుకున్నారు. వాటికి కట్టుబడి వ్యవహారాలు చేసేవారు. ఏ నాడూ ఆ ధర్మాన్ని తప్పలేదు. గీత దాటలేదు. ప్రాచీన భారతీయ దిగ్గజాలు, మునులు , మహర్షులు అందించిన ఆధ్యాత్మిక బాటనూ వీడలేదు. చదువుకునే రోజుల నుంచే కుల మతాలకతీతంగా ప్రాంతాలకతీతంగా నడుచుకునే వారు. ఉన్మాదాలను దరి చేరనిచ్చేవారు కాదు. అదే సమయంలో భారతీయతను, హిందూ ధర్మాన్ని ఎవరైనా విమర్శిస్తే సహించేవారూ కారు.









## దేశం కోసం ఎందాకైనా..!

# ధర్మం కోసం ఎంతకైనా..!

**నమ్మిన సిద్ధాంతాల కోసం దేనికైనా సిద్ధం..అదే కిషన్ లక్ష్యం**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో చురుగ్గా ఉండేవారు. అక్కడే దేశం అంటే ఏంటో..ధర్మం అంటే ఏంటో..సాటి మనిషిని ఎలా ఆదుకోవాలో వసుధైక కుటుంబం అంటే ఏంటో నాలుగు వేదాలు మనకిచ్చిన సంపద ఏంటో వాటి విలువ ఏంటో తెలుసుకున్నారు. అఖండ భారతావని అద్భుత చరిత్రను ఆకళింపు చేసుకున్నారు. ప్రపంచాని భారత దేశమే ఆది గురువని పెద్దలు చెప్పిన సత్యాన్ని అక్కడే గ్రహించారు. ఆనందంతో ..గర్వంతో ఉప్పొంగారు. అంతటి ఘన చరిత్ర ఉన్న భారతీయ వైభవం కోసం.. ప్రపంచ దేశాలు అసూయపడే భారతీయత సనాతన ధర్మాల గురించి విన్నారు.



Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



దేహం కన్నా దేశమే ముఖ్యమనుకున్నారు. ప్రాణం కన్నా హిందూ ధర్మమే గొప్పదని తెలుసుకున్నారు. భారత మాత రక్షణ కోసం..నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండడం కోసం ఎందాకైనా వెళ్లడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉండాలని యుక్త వయసు రాకముందే దీక్ష బూనారు. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద ల బోధనలను అణువణువునా పదిలంగా దాచుకున్నారు. బాల్యంలో తెలుసుకున్న ధర్మాన్నీ ఇప్పటికీ గుండెల్లో పదిలంగా ఉంచుకున్నారు. అవి చెప్పినట్లే నడుచుకుంటున్నారు.





# రాజకీయం అంటే సమాజం పట్ల బాధ్యతగా ఉండడమే

## రాజకీయ నాయకులు ఉండాల్సింది నిరుపేదల రక్షణ కోసమే





చదువుకునే రోజుల్లోనే రాజకీయాల పట్ల అవగాహన వచ్చింది. పదో తరగతి లోకి అడుగు పెట్టక ముందే నాడే దేశంలో చోటు చేసుకుంటోన్న రాజకీయ పరిణామాలను శ్రద్ధగా గమనిస్తూ వచ్చారు కిషన్ రెడ్డి. ఇండియా అంటేనే ఇందిర....ఇందిర అంటేనే ఇండియా అని దేశ వ్యాప్తంగా నాటి ప్రధాని ఇందిరా గాంధీని కీర్తిస్తోన్న తరుణంలో ఆమె పాలన తెచ్చిన ఎమర్జెన్సీపైనా ఆమె రాజకీయ విధానాలపైనా తిరుగుబాటు జెండా ఎగరేసిన ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు సోషలిస్ట్ నాయకుడు లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ్ ను స్ఫూర్తిగా తీసుకున్నారు. కిషన్ రెడ్డి. ఎమర్జెన్సీని చీల్చి చెండాడుతూ ప్రతిపక్షాలను ఒక్కతాటిపైకి తెచ్చారు జయప్రకాష్. ఆ సమయంలోనే రాజకీయాల్లో అడుగు పెట్టారు కిషన్ రెడ్డి. 1977లో జనతా పార్టీలో యువ నాయకుడిగా చేరారు.1980 లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం నుంచే ఆ పార్టీలో సామాన్య కార్యకర్తగా చేరారు.







ఇప్పటికి 44 ఏళ్లుగా ఆ బిజెపిలోనే కొనసాగుతున్నారు. పదవులకోసమో..ప్రాపకాలకోసమే ఏనాడూ పార్టీలు మారలేదు. ప్రలోభాలకు లొంగలేదు. శ్రీరామ చంద్రుణ్ని అమితంగా భక్తితో కొలిచే కిషన్ రెడ్డి రాముడికి ఒకటే మాట ఒకటే బాణం అన్నట్లే ఒకటే పార్టీ ఒకటే మాట అంటూ బిజెపినే అంటి పెట్టుకుని ఉన్నారు. రాజకీయం అంటే సమాజం పట్ల బాధ్యతతో మెలగడమే అంటారు కిషన్ రెడ్డి. ప్రజాప్రతినితులు ఉండేది నిరుపేదల హక్కుల రక్షణ కోసమే అని ఆయన నమ్ముతారు.


tv SANDESH
www.Sandeshtv.in



# అంచెలంచెలుగా ఎదిగి..
# ఎంత ఎదిగినా అణగి మణగి

## ఒక్కో మెట్టు ఎక్కి ఉన్నత శిఖరం అధిరోహించిన కిషన్

1980లో బిజెపిలో అడుగు పెట్టిన కిషన్ రెడ్డి తన పనితీరుతో నాయకత్వాన్ని మెప్పించి అంచెలంచెలుగా ఒక్కో మెట్టు ఎక్కుతూ ఎదిగారు.రాత్రికి రాత్రే ఆయన కేంద్ర మంత్రి అయిపోలేదు. దానికోసం దశాబ్దాల పాటు చిత్తశుద్ధితో కఠోర శ్రమతో పార్టీకీ, ప్రజలకు సేవ చేశారాయన.1980లో భారతీయ జనతా యువ మోర్చా రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పదవి దక్కింది. తన పై నాయకులు తనకు అప్పగించిన ఏ పని అయినా నమ్మకగా నిజాయితీగా చేసుకుపోయారు. దాని



ఫలితంగానే మూడేళ్ల తిరిగే సరికి 1983 లో భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పదవి కిషన్ రెడ్డిని వెతుక్కుంటూ వచ్చి ఆయన్ను వరించింది. ప్రమోషన్ వచ్చింది కదా అని కళ్లు నెత్తికి ఎక్కనీయలేదు. అంతే నిబద్ధతతో కష్టపడ్డారు. ఏడాది తిరిగేసరికి 1984లో భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిపోయారు. ఏడాది తర్వాత 1985లో బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా అందలం ఎక్కారు. ఏడేళ్లు ఆ పదవిలో ఉమ్మడి ఏపీ వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ బలోపేతానికి కృషి చేశారు. 1992 లో బిజెవైఎం జాతీయ కార్యదర్శి గా ప్రమోట్ అయ్యారు. కొద్ది నెల ల్లోనే బిజెవైఎం ఉపాధ్యక్షుడు అయ్యారు. 1994 లో బిజెవైఎం జాతీయ ప్రధాన కార్యదర్శి గా అవకాశం దక్కింది.2001 లో ఉమ్మడి ఏపీలో బిజెపి రాష్ట్ర శాఖ కోశాధికారిగా నియమితుల య్యారు.2004 వచ్చే సరికి బిజెవైఎం కి జాతీయ అధ్యక్షుడు అయ్యి నెంబర్ వన్ అయ్యారు.

Stv SANDESH
www.Sandeshtv.in





# తెలంగాణ ఉద్యమంలోనూ

# తనదైన పాత్ర

## ప్రత్యేక రాష్ట్రం కోసం కిషన్ రెడ్డి

రాజకీయ నాయకుడిగా, ప్రజాప్రతినిథిగా వివిధ ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూనే వచ్చారు కిషన్ రెడ్డి. ఈ క్రమంలో తన మాతృభూమి ఆత్మఘోషనూ విన్నారాయన. ప్రత్యేక తెలంగాణా సాధన కోసం వందలాదిమంది బలిదానాలు చేసిన ఉద్యమ చరిత్ర ఉంది. మలి దశ తెలంగాణా ఉద్యమం జోరుగా సాగుతున్నప్పుడు బిజెపి నాయకుడిగా..తెలంగాణ బిడ్డగా కిషన్ రెడ్డి కూడా ఉద్యమంలో ముందుకు ఉరికారు. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాల్సిందే అన్న డిమాండ్ తో ఆయన పాలమూరు జిల్లా మాగనూరు మండలం కృష్ణా గ్రామం నుంచి 2012లో భారతీయ జనతా పార్టీ తరపున పోరు యాత్ర ప్రారంభించారు. 22 రోజుల పాటు సాగిన ఈ యాత్ర కు శ్రీకారం చుట్టిన రోజున చేపట్టిన కార్యక్రమానికి పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ గడ్కరీ హాజరయ్యారు.యూపీయే ప్రభుత్వం తెలంగాణా బిల్లు ఆమోదానికి ప్రతిబంధకాలు సృష్టించే అవకాశం



ఇవ్వకూడదని కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ పార్లమెంటులో వ్యూహాత్మకంగా వ్యవహరించి తెలంగాణా బిల్లు ఆమోదం పొందడంలో కీలక పాత్ర పోషించింది. ఈ విజయంలో తెలంగాణా బిజెపి నేతల పట్టుదల కూడా ఉంది.



# మూడు సార్లు ఎమ్మెల్యే
# రెండు సార్లు ఎంపీగా గెలిచిన
# కాళ్లెప్పుడూ నేలపైనే

రాజకీయాల్లో చిన్న పదవి వస్తే చాలు ఎంతో ఎదిగిపోయాం అనుకుంటారు చాలా మంది. కళ్లు నెత్తికెక్కేస్తాయి. గర్వం తలకెక్కేస్తుంది. కానీ కిషన్ రెడ్డి ఆ రెండింటినీ తన దరికి చేరనీయలేదు ఇంతవరకు. ఎంత పెద్ద పదవి వచ్చినా గర్వంతో పొంగలేదు. ఒడిదుడుకులు ఎదురైనపుడు అననుకూల పరిస్థితులు వెక్కిరించినపుడు దిగాలు పడిపోలేదు. విజయాన్నీ..అపజయాన్నీ సమానంగానే తీసుకున్నారు. చీకటి వెలుతుల మాదిరిగానే పరాజయాలు విజయాలు ఒకదాని వెంట మరొకటి నడుస్తాయని అంటారాయన. సుఖం ఉన్న చోటనే దుఖం కూడా ఉంటుందంటారు.







2004 ఎన్నికల్లో కిషన్ రెడ్డి మొదటి సారి అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగారు. హిమాయత్ నగర్ నియోజక వర్గం నుండి పోటీ చేసి గెలిచారు. ఎమ్మెల్యే అయ్యారు. అయిదేళ్ల పాటు అసెంబ్లీలో వివిధ వర్గాల ప్రజల సమస్యలపై గళమెత్తారు. హిమాయత్ నగర్ నియోజక వర్గ సమస్యలకోసం పోరాడారు. ఈ క్రమంలో ఆయన ఏ రోజూ గీత దాటలేదు. అసెంబ్లీలో ఎంతో హుందాగా వ్యవహరించారు. అందుకే ఆయనపై చిన్న మచ్చ కూడా పడలేదు. రాజకీయ





## విజయం వచ్చినపుడు పొంగిపోలేదు

# ఓటమి వెక్కిరించినపుడు కృంగిపోలేదు



ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలకు దిగలేదు. ఒక ఆరోపణ చేస్తే దానికి తన దగ్గర సాక్ష్యాధారాలు ఉంటేనే చేసేవారు. గాలి మాటలు పోగేసి ఎవరిపైనా ఏనాడూ విమర్శలు చేయలేదు.

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



2009 లో నియోజక వర్గాల పునర్విభజనలో భాగంగా హిమాయత్ నగర్ నియోజక వర్గం కనుమరుగు అయ్యింది. అంబర్ పేట నియోజక వర్గం నుండి పోటీ చేసి ఘన విజయం సాధించారు.2010 లో ఉమ్మడి ఏపీ బిజెపి అధ్యక్షుడిగా నియమితులయ్యారు.2014 ఎన్నికల్లోనూ అంబర్ పేట నుండి పోటీ చేసి మూడో సారి ఎమ్మెల్యే అయ్యారు. అదే సంవత్సరం మరోసారి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు.2016 నుండి 2018 వరకు తెలంగాణా శాసన సభలో బిజెపి శాసన సభాపక్ష నాయకుడిగా వ్యవహరించారు.2018 ఎన్నికల్లో టి.ఆర్.ఎస్. ప్రభంజనంలో కిషన్ రెడ్డి ఓటమి చెందారు. అయితే ఏడాది తిరక్కుండానే వచ్చిన లోక్ సభ ఎన్నికల్లో తన సత్తా చాటి సికింద్రాబాద్ నుండి గెలిచి ఎంపీ అయ్యారు. పార్టీ ఆవిర్భావం నుంచి నిజాయితీగా పనిచేస్తోన్న కిషన్ రెడ్డిని నరేంద్ర మోదీ తన కేబినెట్ లో చేర్చుకుని సహాయ మంత్రి పదవి ఇచ్చారు.అప్పట్లో హోం శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. సహాయ మంత్రిగా ఆయన పనితీరు మెచ్చి 2021లో కిషన్ రెడ్డిని కేంద్ర సాంస్క ృతిక ,పర్యాటక,ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రిగా కేబినెట్ హోదా కల్పించారు మోదీ.



కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండగానే 2023 అసెంబ్లీ ఎన్నికలు తరుముకు వచ్చాయి. తెలంగాణాలో పార్టీకి మెరుగైన విజయాలు అందించాలంటే అందరినీ కలుపుకుపోయే నాయకుడు కావాలి. అన్ని వర్గాలను సమానంగా ఆదరించే నాయకుడై ఉండాలి. వివాద రహితుడు అయ్యి ఉండాలి. అందరికీ ఆమోద యోగ్యుడు కూడా కావాలి. ఆ తరుణంలో పార్టీ హైకమాండ్ దృష్టిలో ఒకే ఒక్కరు మెదిలారు. అంతే వెంటనే కిషన్ రెడ్డిని తెలంగాణా బిజెపి అధ్యక్షుడిగా నియమించింది బిజెపి జాతీయ నాయకత్వం. తనకు అప్పగించిన పనిని



# మూడో సారి పార్టీ అధ్యక్షుడిగా

# కిషన్ రెడ్డి



## 2023అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి బలం పెంచిన నేత

అంతే నిబద్ధతతో చిత్తశుద్ధితో నిర్వర్తించారు కిషన్ రెడ్డి తెలంగాణా అసెంబ్లీలో ఏకంగా ఎనిమిది మంది బిజెపి ఎమ్మెల్యేలను అడుగు పెట్టేలా విజయాలు సాధించి పెట్టారు కిషన్ రెడ్డి. పార్టీ నాయకత్వం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టారు. దాన్ని నాయకత్వం కూడా గుర్తించింది. తాజాగా ఈ లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుండి మరోసారి విజయం సాధించారు కిషన్ రెడ్డి. కేంద్రంలో ఎన్డీయే హ్యాట్రిక్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. నరేంద్ర మోదీ హ్యాట్రిక్ ప్రధానిగా కొలువు తీరారు. తన కొలువులో విలువైన ఆణిముత్యం కిషన్ రెడ్డికీ చోటు కల్పించారు నరేంద్ర మోదీ.




# అభివృద్ధి కోసం

# అడుగడుగునా కృషి

## తెలుగు రాష్ట్రాల ప్రగతికోసం ఎన్నో నిధులు తెచ్చిన నాయకుడు



ప్రజలు ఆశీర్వదిస్తే ఎంపీ అయ్యారు. ప్రధాని ఆశీర్వదిస్తే కేంద్ర మంత్రి అయ్యారు. ఆ పదవితో ప్రజల రుణం తీర్చుకోవాలనుకున్నారు కిషన్ రెడ్డి. ఆయన మొత్తం దేశానికి మంత్రి. అందుకే వివిధ రాష్ట్రాల్లో ఎన్నో అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టారు . ఆ క్రమంలోనే తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకూ ఎన్నో నిధులు సాధించి అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంతో ట్రాఫిక్ కష్టాలకు చెక్ చెప్పాలనుకున్నారు. దీనికోసం 26 వేల కోట్ల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం నుండి తెప్పించారు.



నిత్యం ట్రాఫిక్ .జామ్ లతో నరకయాతన పడుతోన్న అంబర్ పేట ఆరో నంబర్ రోడ్డు వద్ద 266 కోట్ల రూపాయల వ్యయంతో ఫ్లై ఓవర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీనికి సంబంధించి స్థల సేకరణ కోసం నాటి ముఖ్యమంత్రి కేసీయార్ కు



లేఖ రాయడమే కాదు సానుకూలంగా స్పందించేలా చొరవ తీసుకున్నారు. నాగ్ పూర్ కరీం నగర్ హైవేలను కలిపేందుకు ఉద్దేశించిన ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ రంగానికి చెందిన 175 ఎకరాల భూమిని కేటాయించడంలో కిషన్ రెడ్డి చొరవ తీసుకున్నారు. మూడు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న లాలాపేట -సత్యా నగర్ అప్రోచ్ రోడ్ మంజూరు చేయించారు. లెక్కకు మించిన చోట్ల కొత్త రహదారులు, ఫుట్ పాత్ బాటలు నిర్మించారు.




# తెలంగాణాలో రైల్వేలకు మహార్దశ

**వివిధ రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు వేలాది కోట్ల నిధుల సాధన**

తెలంగాణా ప్రాంతంలో రైల్వే స్టేషన్లను అంతర్యాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. కిషన్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తోన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ కోసం ఏకంగా 719 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. ఈ పనులు వాయువేగంతో జరుగుతున్నాయి. ఈ ఆధునికీకరణ పనులు పూర్తి అయితే ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. అలాగే నాంపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం 327 కోట్లు మంజూరు అయ్యాయి. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ కు 375 కోట్లు మంజూరయ్యాయి. బేగంపేట రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు 22.57 కోట్ల రూపాయలు మంజూరు చేయించారు కిషన్ రెడ్డి.తెలంగాణాకు నాలుగు వందే భారత్ రైళ్లను సాధించారు.



S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో రద్దీని నివారించేందుకు ఆంధ్ర ప్రదేశ్ వైపు నుండి వచ్చే పలు రైళ్లను సికింద్రాబాద్ వరకు రావలసిన అవసరం లేకుండా శివారులో చర్లపల్లి వద్ద శాటిలైట్ టెర్మినల్ ఏర్పాటు చేస్తున్నారు. దీనికోసం ఏకంగా 248.01 కోట్లు నిధులు విడుదల అయ్యాయి.ఈ పనులు కూడా శరవేంగా జరుగుతున్నాయి. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఎం.ఎం.టి.ఎస్. రైలు సదుపాయాన్ని యాదాద్రి వరకు విస్తరిస్తున్నారు. దీనికోసం 1165 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అవుటర్ రింగ్ రైల్ (ఓ.ఆర్.ఆర్.) వ్యవస్థ ఏర్పాటు కోసం



12,600 కోట్లు మంజూరు అయ్యాయి. రీజనల్ రింగ్ రోడ్ కు సమాంతరంగా ఈ అవుటర్ రింగ్ రైల్ బైపాస్ కం రైల్ ఓవర్ రైల్ వ్యవస్థ అక్కన పేట్, యాదాద్రి,చిట్యాల, బూర్గుల, వికారాబాద్, గేట్ వనం పల్లిని అనుసంధానం చేస్తుంది. నిత్యం భక్తులతో కిట కిట లాడే యాదాద్రి రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు 24.5 కోట్లు మంజూరు చేయించారు. ఇవి కాక కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకోసం పాటు పడ్డారు. అదే విధంగా కొన్ని లైన్ల విద్యుదీకరణ కు నిధులు సాధించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా నాలుగు వందేభారత్ రైళ్లనువర్చువల్గా ప్రారంభించారు.

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in





# అయిదేళ్లలో దాదాపు 40 కమ్యూనిటీ మల్టీ పర్పస్ హాళ్లు

## 365 రోజులూ అభివృద్ధి కార్యక్రమాలతో హోరెత్తిస్తోన్న మంత్రి

సికింద్రాబాద్ లోక్ సభ నియోజక వర్గ పరిధిలో అయిదేళ్ల స్వల్ప వ్యవధిలోనే గతంలో యాభై ఏళ్లల్లో జరగని అభివృద్ధి చేసి చూపించారు కిషన్ రెడ్డి. కొత్తగా 23 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మరో 16 కమ్యూనిటీ హాళ్లలో అదనపు అంతస్థులు, అదనపు మౌలిక సదుపాయాల కల్పనకోసం కోట్లాది రూపాయల నిధులు విడుదల చేయించారు. వీటిలో కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని ప్రారంభోత్సవాలు కూడా జరుపుకున్నాయి. మరి కొన్ని జెట్ వేగంతో నిర్మాణం జరుపుకుంటున్నాయి.మంగర్ బస్తీ, విజయనగర్ కాలనీ.జగదాంబ నగర్, ఆసిప్ నగర్, దాయ్ బాగ్ ,గుడిమల్కాపూర్ లోని ఎస్.బి.ఐ. కాలనీ, డాక్టర్



బి.ఆర్. అంబేడ్కర్ వాలీ బాల్ క్లబ్ ,టక్కీ జైల్ ధోబీ ఘాట్ ,కాచిగూడ, బాగ్ అంబర్ పేటలోని వైబవ్ నగర్, షంషీర్ బాగ్ , హిమాయత్ నగర్ లోని బగ్గీ ఖానా స్లమ్ లతో పాటు జూబ్లీ హిల్స్, ముషీరా బాద్,సనత్ నగర్, లాలాపేట తదితర ప్రాంతాల్లో వీటిని నిర్మించారు.



# పవర్ బోర్ వెల్స్‌తో తాగునీటి సమస్య పరిష్కారం



సికింద్రా బాద్ నియోజక వర్గం పరిధిలో వందకు పైగా పవర్ బోర్ వెల్స్ ఏర్పాటు చేశారు. వీటితో వివిధ బస్తీల్లో తాగునీటి కట కటకు అడ్డుకట్ట వేసి ప్రజల దాహార్తి తీర్చారు. ఒక వైపు మంచి నీటి వసతి సదుపాయాలు పెంపొదిస్తూనే మరో వైపు మురుగునీటి పారుదల వ్యవస్థలను పటిష్టం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించారు. సికింద్రాబాద్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లోనూ తాగునీటి సమస్య లేకుండా చొరవ తీసుకున్నారు. నిధులు మంజూరు చేయించుకోవడమే కాకుండా పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.బస్తీల్లో పారిశుధ్యానికీ పెద్ద పీట వేశారు.



Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



కరోనా మహమ్మారి విలయ తాండవం చేస్తోన్న వేళ కరోనా నుండి రక్షణ కోసం వ్యాక్సీన్ల కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది ప్రభుత్వం. వ్యాక్సినేషన్ కోసం సికింద్రాబాద్ లోక్ సభ నియోజక వర్గం పరిధిలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో షెడ్స్ ఏర్పాటు చేశారు. కరోనా రెండో వేవ్ లో

# ఆరోగ్యమే మహాభాగ్యం

## ఆసుపత్రుల్లో అదనపు సదుపాయాలతో రాజయోగం



ఆక్సిజన్ కొరతను దృష్టిలో పెట్టుకుని తెలంగాణాలో 40 శాస్వత ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటుకు పి.ఎం. కేర్స్ నుండి నిధులు మంజూరు చేయించారు. నిమిషానికి వెయ్యి లీటర్ల ఆక్సిజన్ ఉత్పత్తి సామర్ధ్యంతో హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల్లో 7 ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటు చేయించారు. రెండు వందలకు పైగా ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లను పంపిణీ చేశారు. 29 ఆయుష్ హెల్త్ మరియు వెల్ నెస్ సెంటర్లు ,89 నూతన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంట్లు నిర్మించారు.మరో 18 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో అదనపు వసతులు కల్పించారు.120 బస్తీ దవాఖానాల్లోనూ అవసరమైన ఏర్పాట్లు చేయించారు. రోగులకు అత్యవసర వైద్య చికిత్సలు అందించేందుకోసం నాంపల్లి ఏరియా హాస్పిటల్, ఎర్రగడ్డ ప్రభుత్వ సాధారణ, ఛాతీ ఆసుపత్రి, ఎర్రగడ్డలోని ఆయుర్వేద ఆసుపత్రి, నల్లకుంటలోని ఫీవర్ ఆసుపత్రులకు అంబులెన్సులు అందించారు.



# విద్యా వికాసానికి..విజ్ఞాన సముపార్జనకు పెద్ద పీట

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత



పాఠశాలల్లో మౌలిక పదుపాయాల కల్పనకు నిధులు

విద్యార్థులు ప్రపంచాన్ని జయించాలంటే విజ్ఞానాన్ని అంది పుచ్చుకోవాలి. విజ్ఞాన శాస్త్రంలో నైపుణ్యాలు సాధించాలంటే అందుకు తగ్గ సదుపాయాలు అందుబాటులో ఉండాలి. సికింద్రాబాద్ లోక్ సభ నియోజక వర్గం పరిధిలో కిషన్ రెడ్డి దీనికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఏడు ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేయించారు. అంబర్ పేట్, మాసబ్ ట్యాంక్, హిమాయత్ నగర్, ఖైరతాబాద్ లోని జవహర్ నగర్, లాలాపేట్, నారాయణ గూడ,జామై ఉస్మానియా ప్రాంతాల్లోని స్కూళ్లలో వీటిని ఏర్పాటు చేశారు. 23 ప్రభుత్వ పాఠశాలలకు 1100కి పైగా బెంచీలు టేబుళ్లు అందించారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, హాస్టళ్లలో 1200 టాయిలెట్ క్లీనింగ్ మెషీన్లను పంపిణీ చేశారు.23 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ను మంజూరు చేశారు.55 ప్రభుత్వ పాఠశాలల్లో 55 డిజిటల్ క్లాస్ రూమ్స్ ను ఏర్పాటు చేయించారు.14 ఉన్నత



కేటాయించారు. రసూల్ పురాలో పిఎం. ఎస్.హెచ్.ఆర్.ఐ. స్కూల్ ను ఏర్పాటు చేశారు. మల్లేపల్లి వద్ద మోడల్ ఐటీఐ ని ఏర్పాటు చేశారు.






# యువతకు ఉపాధి- ఆపన్నులకు సంక్షేమం




సికింద్రాబాద్- జీతో సికింద్రాబాద్, రోజ్ గార్ మేళా, కౌశల్ మహోత్సవ్, హెల్తీ బేబీ షో,, దివ్యాంగులకు ఆసరా, వంటి కార్యక్రమాలను నిర్వహించి అందులో పాల్గొన్నారు. వీటితో పాటు దిశ కమిటీ కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో 12 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా రోజ్ గార్ మేళా పేరుతో ప్రతీ నెలా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో యువతకు ఉద్యోగాలు కల్పించారు.



కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్య క్రమాల ద్వారా సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజక వర్గ ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఖేలో





# దివ్యాంగులకు ఆసరా

దివ్యాంగులకు అవసరమైన రక రకాల పరికరాలు పంపిణీ చేశారు. హియరింగ్ కిట్స్, వీల్ ఛెయిర్లు, కృత్రిమ అవయువాలు, అందించారు నియోజక వర్గ పరిధిలో పది కోట్ల రూపాయలకు పైగా వీటికోసం వెచ్చించారు. నరేంద్ర మోదీ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని కేంద్ర మంత్రి అమిత్ షా చేతుల మీదుగా వీటిని పంపిణీ చేయించారు.హెల్తీ బేబీ షో కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ నియోజక వర్గంలో 6800కిపైగా హెల్తీ బేబీ కిట్లను పంపిణీ చేశారు. తల్లీ బిడ్డల పోషణ కోసం ఈ కిట్లను రూపొందించారు. ఖేలో సికింద్రాబాద్ జీతో సికింద్రాబాద్ పేరిట నిర్వహించిన కార్యక్రమంలో పది రోజుల పాటు 50 క్రీడా మైదనాల్లో 7 రకాల క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు.7279 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.స్టాండప్ ఇండియా పథకం కింద 3887 మంది లబ్ధిదారులకు 1009.61 కోట్లు పంపిణీ చేశారు. పిఎం సేవానిధి కింద 58,251 మంది వీధి వ్యాపారులకు 140.31 కోట్లు పంపిణీ చేశారు. పిఎం. ముద్ర యోజన పథకం కింద 25,18,566 మంది లబ్దిదారులకు 20,864.92 కోట్లు పంపిణీ చేశారు.3,33,377 మందికి ఈ శ్రమ్ కార్డులు అందజేశారు.21 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, మూడు మైనారిటీ జూనియర్ కాలేజీల ఏర్పాటు కోసం పిఎం జన వికాస్ కార్యక్రమం పథకం కింద 436 కోట్లు విడుదల చేయించారు.




S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



# వృత్తి నైపుణ్యాలతో మహిళల జీవితాల్లో వెలుగులు

సికింద్రాబాద్ లోక్ సభ నియోజక వర్గం పరిధిలో 16 స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పదికి పైగా సర్టిఫికెట్ ఆధారిత కోర్సుల్లో మహిళలకు శిక్షణ అందించారు. ఈ సెంటర్లలో 16 వేల మందికి పైగా మహిళలు వివిధ వృత్తి కోర్సుల్లో శిక్షణ పొంది నైపుణ్యాలు పెంచుకుని ఉపాధి పొందుతున్నారు. బల్కంపేట, నారాయణ గూడ, పాన్ బజార్, తార్నాక, మాణికేశ్వర నగర్, బాగ్ అంబర్ పేట, పోచమ్మ బస్తీ, మెహదీ పట్నం, నర్సింహ బస్తీ, ఈస్ట్ మారేడ్ పల్లి, మెట్టుగూడ, అంబర్ పేట వంటి 16 ఏరియాల్లో వీటిని నిర్వహిస్తున్నారు.



www.Sandeshtv.in

# పదహారేళ్ల పాటు పార్టీ ఆఫీసులోనే మకాం..చదువు



## వి.వి.రామారావు భోజనానికి రమ్మనమనేవారు

చదువుకునే రోజుల్లో స్కూల్లో మాస్టారు లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ్ అనే ఓ రెబెల్ ఇందిరాగాంధీని దడ దడ లాడిస్తున్నారని విద్యార్థులకు చెప్పారు. అది ఎక్కువ మంది దృష్టిలోకి వెళ్లలేదు కానీ.. కిషన్ రెడ్డికి అమాంతం అది నచ్చేసింది. కొండలాంటి ఇందిరను ఎదరించే ధీశాలి శైలి నచ్చింది. అదే ఆయన్ను రాజకీయాల వైపు ఆలోచించేలా చేసింది. చదువుకునే రోజుల్లో రోజూ బిజెపి ఆఫీసుకు వెళ్లేవారు కిషన్ రెడ్డి. పార్టీ నేతలు కానీ..అతిథులు కానీ వస్తే వారికి కుర్చీలు వేసి వినయంగా ఉండేవారు. బడికి వెళ్లి చదువుకుని తిరిగి పార్టీ ఆఫీసుకు వచ్చేవారు. అంత చిత్తశుద్ధిగా వ్యవహరించే కిషన్ రెడ్డిని చూసి వి.వి.రామారావుకు ముచ్చట వేసింది. తాను భోజనం చేసేటపుడు కిషన్ రెడ్డిని కూడా పిలవడం మొదలు పెట్టారు. బడినుంచి వచ్చిన తర్వాత కూడా ఆఫీసులో రాత్రి పొద్దు పోయే దాకా ఉండేవారు కిషన్ రెడ్డి. అది చూసి పోనీ ఆఫీసులోనే ఉండచ్చు కదా.. అర్ధరాత్రి అపరాత్రి వెళ్లడం ఎందుకు? అని రామారావుతో పాటు మరి కొందరు నేతలు అనడంతో అదే మంచిదనుకున్నారు కిషన్ రెడ్డి. అంతే 16 ఏళ్ల పాటు బిజెపి కార్యాలయమే ఆయనకు ఇల్లు అయిపోయింది. అక్కడే బస చేయడం. బడికి వెళ్లడం. తిరిగి ఆఫీసుకు రావడం. అప్పుడప్పుడు తండ్రి వచ్చి పలకరించేవారు. బంధువులు మాత్రం అప్పట్లో అంతగా అస్తిత్వంలో లేని బిజెపిలో తిరుగుతోన్న కిషన్ రెడ్డిని హేళన చేసేవారు. కిషన్ రెడ్డి బంధువులంతా కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. దాంతో బిజెపిలో తిరగడం అంటే చెడిపోవడంగా వారు భావించేవారు. మీ అబ్బాయిని అలా వదిలేశారేంటి? అని కిషన్ రెడ్డి తల్లిదండ్రులను ఆడిపోసుకునేవారు. అయితే కిషన్ రెడ్డి ఒక్క అడుగు వెనక్కి వేయలేదు. ఆయన తండ్రి కొడుకుని బిజెపి లో తిరగద్దని చెప్పలేదు.అలా సత్రం నిద్ర మఠం భోజనం అన్నట్లు పార్టీ మకాం పార్టీ భోజనం అన్నట్లుగా అతుక్కుపోయారు కిషన్ రెడ్డి.





stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

బిజెపి కార్యాలయంలో పెద్ద నేతలంతా కిషన్ రెడ్డిని ప్రేమగా చూసుకునేవారు. విదిరామారావు, దత్తాత్రేయ, వెంకయ్యనాయుడులకు కిషన్ రెడ్డి అంటే వల్లమాలిన అభిమానం. ఏ పని అప్పగించినా క్రమశిక్షణతో, చిత్తశుద్ధితో, నిజాయితీగా పనిచేస్తారని కిషన్ రెడ్డి పై వాత్సల్యం ఉండేది. ఈ క్రమంలో హిమాచల ప్రదేశ్ గవర్నర్ గా ఉన్న బండారు దత్తాత్రేయతో ఎక్కువ అనుబంధం ఉండేది. ఎక్కడికి వెళ్లాల్సి వచ్చినా..



# దత్తాత్రేయతో స్కూటర్ జర్నీ

## పెళ్లయ్యే వరకు దత్తన్న స్కూటర్‌తోనే సహవాసం



ఏ కార్యక్రమానికి వెళ్లాలన్నా దత్తాత్రేయ తో పాటు స్కూటర్ పై వెళ్లేవారు కిషన్ రెడ్డి. మొదట్లో దత్తాత్రేయ డ్రైవింగ్ చేస్తే కిషన్ రెడ్డి వెనకాల కూర్చునేవారు. ఆ తర్వాత కిషన్ రెడ్డి డ్రైవ్ చేస్తే దత్తాత్రేయ వెనకాల కూర్చునే వారు. పార్టీ పరంగా ఏ కార్యక్రమానికి ఎక్కడికి వెళ్లినా చాలా నిరాడంబరంగానే ఉండేవారు. బస్సులపై వెళ్లడం అక్కడ రిక్షాలపై తిరగడం. అంతే కానీ కార్లు, స్టార్ హోటళ్లు ఉండేవి కావు. కార్యకర్తల ఇళ్లల్లోనూ భోజనాలు. ఏది దొరికితే దాంతో కడుపు నింపుకోవడం. దత్తాత్రేయ పార్టీలో బాగా ఎదిగిన తర్వాత ఆయనకు నాయిని నరసింహారెడ్డి వల్ల ఓ కారు వచ్చింది. అప్పట్నుంచి దత్తాత్రేయ ఆ కారులో వెళ్లేవారు. దత్తాత్రేయ స్కూటర్ కిషన్ రెడ్డికి వచ్చింది. దాన్ని ఎంతో ప్రేమగా జాగ్రత్తగా 16 సంవత్సరాల పాటు వాడారు కిషన్ రెడ్డి. తన పెళ్లి అయ్యేవరకు అదే స్కూటర్. కిషన్ రెడ్డి యువ మోర్చాకి జాతీయ స్థాయి నాయకుడు అయ్యాక.. పార్టీ లో ని నేతలంతా కలిసి నాయకత్వం అనుమతితో అందరూ తలా ఇంతా అని వేసుకుని కిషన్ రెడ్డికి ఓ మారుతీ కారు కొని ఇచ్చారు. అదే కిషన్ రెడ్డి మొదటి కారు.





# ఓటరుకు ఒక్క రూపాయి ఇచ్చింది లేదు..

# కార్యకర్తకు ఒక్క పైరవీ చేసింది లేదు

## కిషనన్న ఇంతేనని కార్యకర్తలే తమ తీరు మార్చుకోక తప్పలేదు

ఎంతో నిరాడంబరంగా ఉండే కిషన్ రెడ్డి అవినీతికి ఆమడ దూరం. మూడు సార్లు ఎమ్మెల్యేగా..రెండుసార్లు ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి ఓటర్లకు ఒక్క రూపాయి కూడా పంచలేదంటే ఆయన ఆలోచన తీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అంతే కాదు తన బహిరంగ సభలకు జనాన్ని తరలించేందుకు డబ్బులు ఖర్చు చేయడానికి కూడా ఆయన వ్యతిరేకం. అటువంటి పరిస్థితే వస్తే రాజకీయాలే వదులుకుంటాను కానీ వ్యవస్థని డబ్బుతో కలుషితం చేయనంటారు కిషన్ రెడ్డి.కిషన్ రెడ్డికి బిజెపితో సంబంధం లేని చాలా మంది స్నేహితులు ఉన్నారు. ఎన్నికలు వస్తే ఆ స్నేహితులంతా తమ తమ వ్యాపారాలు, వ్యాపకాలు పక్కన పెట్టేసి నెల రోజుల పాటు కిషన్ రెడ్డి కోసం కష్టపడతారు. తామే విరాళాలు అందిస్తారు. కిషన్ రెడ్డి వరుసగా విజయాలు సాధించినా డబ్బుల సంపాదనపై దృష్టి పెట్టలేదు. దానికి ఆయన వ్యతిరేకం. తల్లిదండ్రుల ద్వారా వచ్చిన ఆస్తులే తనకు రెండు తరాలు బతకడానికి సరిపోతుందంటారాయన. అంతకు మించి డబ్బుపై వ్యామోహం పెంచుకుంటే అది రోగమై కూర్చుంటుందని ఆయన అంటారు. ఇక ఆయన గెలిచిన తర్వాత కూడా నియోజక వర్గంలో కాంట్రాక్టర్ల నుండి తమకు కమిషన్ల రూపంలో డబ్బులు ఇప్పించమంటే కిషన్ రెడ్డి ఇప్పించేవారు కారని మొదట్లో ఆయనపై కార్యకర్తలు అసంతృప్తిగా ఉండేవారు.

మీరు వ్యాపారం చేసుకుంటానంటే బ్యాంకుల నుండి రుణాలు ఇప్పిస్తా.. ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు రాకపోతే చెప్పి ఇప్పిస్తా.. అంతే కానీ అక్రమంగా కమిషన్లు, లంచాలు ఇప్పించమంటే నావల్ల కాదు అని కిషన్ రెడ్డి కుండబద్దలు కొట్టేసేవారు. దాంతో కొంతకాలానికి కార్యకర్తలకు కూడా ఆయన తత్వం అర్థమైంది. ఆయన నిజాయితీగా పనిచేస్తున్నప్పుడు తాము కూడా ఆయన అడుగు జాడల్లోనే ఉండాలని అప్పట్నుంచి అటువంటి కోరికలు కోరేవారు కారు.



## మొదట బిజెపిలోకి ఎంట్రీ..

# ఆ తర్వాతనే ఆరెస్సెస్‌తో మైత్రి

సాధారణంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో చాలా కాలం కొనసాగిన వారు ఆ తర్వాత బిజెపిలో చేరేవారు. కానీ కిషన్ రెడ్డి అలా కాదు. ముందుగా బిజెపితోనే అనుబంధం పెంచుకున్నారు. ఆ తర్వాత ఆరెస్సెస్ లో చేరి అక్కడా చురుగ్గా వ్యవహరించేవారు. తనకు నచ్చిన సిద్ధాంతాలే బోధించడంతో వాటిని ఆనందంగా స్వీకరించేవారు.కిషన్ రెడ్డి బిజెపి ఆఫీసుకు రెగ్యులర్ గా రావడం మొదలైన తర్వాత చాలా మంది స్నేహితులు పెరిగారు. నిజానికి వారు బిజెపి నేతలు కారు. కానీ తాను నమ్మిన పార్టీలో కిషన్ రెడ్డి నిజాయితీగా పనిచేయడాన్ని చూసి వారు ఆయన్ను అభిమానించేవారు. ఆ స్నేహితులతో ఇప్పటికీ కలిసి మెలసి ఉంటారు కిషన్ రెడ్డి. స్నేహితులంతా తమ తమ కుటుంబాలతో ఏడాదిలో కనీసం రెండు సార్లు ఎక్కడో ఒక చోట కలుసుకుంటారు. ఆ రోజంతా విందు వినోదాలతో మాటా మంతీతో హాయిగా గడుపుతూ ఉంటారు.



www.Sandeshtv.in

కిషన్ రెడ్డి బిజెపిలో తిరగడం ఇష్టం లేని బంధువుల అసలు కిషన్ రెడ్డికి పెళ్లి కూడా కాదనుకున్నారు. కిషన్ రెడ్డి తండ్రి మాత్రం అడపా దడపా కొన్ని సంబంధాలు తెచ్చేవారు. అవి ఎక్కడో ఒక చోట నచ్చక పెళ్లిదాకా రాలేదు. ఓ సారి కిషన్ రెడ్డి అనుకోకుండా పార్టీ హైకమాండ్ ఆదేశాలతో అమెరికా వెళ్లాల్సి వచ్చింది. తిరుగు ప్రయాణంలో తండ్రికి గుండెపోటు రావడంతో ఆసుపత్రిలో చేరినట్లు తెలిసింది. ఆగమేఘాల మీద ఆసుపత్రికి వెళ్లారు. ఆసుపత్రి బెడ్ పై ఉన్న తండ్రి.. కిషన్..నీకు ఓ మంచి సంబంధం తెచ్చా. ఆ అమ్మాయినే పెళ్లి చేసుకో అని చెప్పారు. తండ్రి అనారోగ్య పరిస్థితితో చలించిపోయి ఉన్న కిషన్ రెడ్డి సరే నాన్నా ముందు నీకు తగ్గనీ అలానే చేస్తా అన్నారు. కానీ తెల్లవారు జామున తండ్రి రెండో సారి



# తండ్రి చివరి కోరిక తీర్చిన కిషనన్న



స్ట్రోక్ రావడంతో కన్నుమూశారు. ఆ తర్వాత కిషన్ రెడ్డి తన తండ్రి చివరి కోరిక మేరకు ఆ అమ్మాయినే పెళ్లి చేసుకున్నారు. తండ్రి ఆదేశాలను అలా పాటించి ఆయనపై తనకున్న భక్తిని ప్రేమను చాటుకున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారు.

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది










భారతీయ జనతా యువమో
కరీంనగర్ జిల్లా
16 మార్చి 1986


FAMOUS





# కిషన్‌రెడ్డి వంటి నాయకులు

# దేశానికి అవసరమన్న చిరంజీవి

## నిబద్ధత, చిత్తశుద్ధి, నిజాయితీలకు కేరాఫ్ అడ్రస్ కిషనే అని కితాబు



రాజకీయాల్లో తనదైన ప్రత్యేక శైలితో ముందుకు సాగుతోన్న కిషన్ రెడ్డికి వివిధ రంగాల్లో..ప్రత్యర్థి పార్టీల్లోనూ ఎందరో ఆప్తులు ఉన్నారు. ఒక్కసారి కిషన్ రెడ్డితో పరిచయం అయిన వారు జీవితాంతం ఆయనతో స్నేహం కొనసాగించాలనే అనుకుంటారు. అటువంటి వారిలో పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి ఒకరు. 2009లో ప్రజారాజ్యం పార్టీతరపున గెలిచి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టిన చిరంజీవికి అంతా కొత్త వాతావరణం. నాటి సిఎం వై.ఎస్.ఆర్. ,ప్రతిపక్ష నేత చంద్ర బాబు నాయుడు  ఇతర సీనియర్ల ప్రసంగాలు ఆవేశకావేషాలు చూసి చిరంజీవి ఆశ్చర్యపోయారు. అయితే అదే అసెంబ్లీలో చాలా కూల్ గా ఎంతో వినయంగా అంత కు మించి హుందాగా మాట్లాడే  బిజెపి ఎమ్మెల్యే కిషన్ రెడ్డిని చూశారు చిరంజీవి. చిరంజీవి సీటుకు పక్కనే కిషన్ రెడ్డి మరో పక్క జయప్రకాష్ నారాయణ్ ఉండేవారు. చిరంజీవికి పద్మవిభూషన్ అవార్డు ప్రకటించినపుడు అవార్డు తీసుకోడానికి ముందే కిషన్ రెడ్డి చిరంజీవిని కలిసి అభినందనలు తెలిపారు. ఆ సందర్భంగా ఇద్దరూ చాలా సేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. కిషన్ రెడ్డి లా  నిజాయితీగా అంశాల ప్రాతిపదికన విషయ పరిజ్ఞానంతో మాట్లాడే నేతలను తాను చూడలేదని చిరంజీవి   ప్రశంసించారు. ఎవ్వరినీ పల్లెత్తు మాట అనకుండా పరుషం గా మాట్లాడకుండా మాట్లాడ్డం కిషన్ రెడ్డి ప్రత్యేకత అని చిరు కొనియాడారు. ఆ తర్వాత చిరంజీవి కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా రేణిగుంటలో తలపెట్టిన ఓ ప్రాజెక్టుకు అన్ని అనుమతులూ మంజూరు అయ్యి రాష్ట్ర విభజన కారణంగా చిరంజీవి రాజీనామా చేయడంతో ఆగిపోయింది. ఆ ప్రాజెక్టును ఆ తర్వాత కేంద్ర పర్యాటక శాఖ మంత్రి అయిన కిషన్ రెడ్డే  పూర్తి చేయడం విశేషం. కిషన్ రెడ్డితో ముచ్చట్లలో చిరంజీవి దీన్ని ప్రస్తావించి చాలా సంతోషం వ్యక్తం చేశారు.

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in






# కరోనా వేళ ప్రాణాలకు తెగించి

# కిషన్ రెడ్డి పర్యవేక్షణ

## నభూతో నభవిష్యతి అని పొగిడిన చిరంజీవి

కరోనా సమయంలో సినీ పరిశ్రమలో కార్మికులకు మెగాస్టార్ చిరంజీవి చొరవ తీసుకుని నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అదే కరోనా సమయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి జాతీయ స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూం కి ఇన్ ఛార్జ్ గా వ్యవహరించారు. నెలన్నర పాటు కంట్రోల్ రూమ్ లోనే ఉండిపోయిన కిషన్ రెడ్డి లాక్ డౌన్ లకు సంబంధించిన సమాచారాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిస్తూ అప్రమత్తం చేశారు. అన్నింటినీ మించి తెలంగాణాలో గాంధీ ఆసుపత్రికి పదే పదే వెళ్లిన కిషన్ రెడ్డి ప్రాణాంతకమని తెలిసినా కరోనా బాధితులను వారు చికిత్స పొందుతోన్న మంచాల వద్దకు వెళ్లి దగ్గర నుండి పరామర్శించారు. కరోనా సమయంలో మేం మీకున్నాం అన్న ధైర్యం ఇచ్చేందుకే అలా వెళ్లాల్సి వచ్చిందని కిషన్ రెడ్డి చెప్పారు.వైద్యులు, నర్సులు, ఎంతో ధైర్యంగా తమ ప్రాణాలు లెక్కచేయకుండా కరోనా బాధితులకు సేవలు అందిస్తోంటే ప్రజాప్రతినిధిని అయిన తాను దూరంగా ఉండడం కరెక్ట్ కాదన్నది కిషన్ రెడ్డి భావన. కానీ ఆయన అలా ఆసుపత్రిలోపలికి వెళ్లడం ఆయన కుటుంబ సభ్యులకు బంధు మిత్రులకు కూడా ఆందోళనగానే ఉండేది. కరోనా సమయంలో దేవాలయాలు కూడా మూసివేసి ఉండేవి. ఆ సమయంలో పేద పూజార్లు అర్చకులతో పాటు, హోంగార్డులు, పోలీసులు ఇతరత్రా పేద కార్మికులకు కిషన్ రెడ్డి నిత్యావసర సరుకులు అందించారు. చిరంజీవి ప్రశ్నకు సమాధానంగా ఈ విషయాన్ని చెప్పిన కిషన్ రెడ్డి రక్తదానాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లి దాన్ని పాపులర్ చేసిన ఘనత మీదే అని చిరంజీవిని కొనియాడారు.

# మోదీ ఫోన్ చేసి ఫోటో ఉందా అని అడిగారు

లాల్ కృష్ణ అడ్వాణీ బిజెపి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బిజెపి తరపున ముగ్గురు యంగ్ లీడర్స్ ను అమెరికా ఆహ్వానం మేరకు పంపాల్సి వచ్చింది. గుజరాత్ నుండి నరేంద్ర మోదీ, కర్నాటక నుండి అనంతకుమార్, ఏపీ నుండి కిషన్ రెడ్డిలను ఎంపిక చేశారు అడ్వాణీ. అయితే అప్పటికి కిషన్ రెడ్డికి పాస్ పోర్ట్ కూడా లేదు. బిజెపి నాయకత్వమే ఆయనకు ఫ్లైట్ టికెట్ ఇచ్చింది. అలా అమెరికా వెళ్లిన మోదీ, కిషన్ రెడ్డి, అనంత కుమార్ లు వైట్ హౌస్ బయట నిలబడి ఫోటో దిగారు. ఇంకో





చిత్రం ఏంటంటే అక్కడికి వెళ్లేటపుడు మోదీ, కిషన్ రెడ్డి ఇద్దరికీ గెడ్డాలు ఉన్నాయి. క్లీన్ షేవ్ తోనే రావాలని చెప్పడంతో ఇద్దరూ అలా వెళ్లారు. వైట్ హౌస్ బయటే ఉండి గైడ్స్ వైట్ హౌస్ గురించి వివరిస్తోంటే ఈ ముగ్గురు యువ నేతలూ శ్రద్ధగా విన్నారు. అయితే కాల క్రమంలో ఆ నరేంద్ర మోదీయే దేశ ప్రధాని అయ్యారు. వైట్ హౌస్ లోకి ఆయనకు ఆహ్వానం అందింది. దర్జాగా ఆయన వైట్ హౌస్ లో అడుగు పెట్టి అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఆ సందర్భంలో నరేంద్ర మోదీ హఠాత్తుగా కిషన్ రెడ్డికి ఫోన్ చేశారు. మనం వైట్ హౌస్ దగ్గర తీయించుకున్న ఫోటోలు నీ దగ్గర ఏమన్నా ఉన్నాయా? అని అడిగారు. ఓల్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఉన్న పాత ఫోటోలన్నింటినీ ఓపిగ్గా వెతికితే ఎనిమిది ఫోటోలు దొరికాయి. వాటిని వెంటనే కిషన్ రెడ్డి మోదీకి పంపారు. వాటినే ఆయన తన ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. నాడు వైట్ హౌస్ బయట నుండి చూసిన వ్యక్తే నేడు వైట్ హౌస్ లోపల ఆతిథ్యం అందుకోబోతున్నాడు అని మోదీ క్యాప్షన్ పెట్టారు. అప్పటినుంచే నరేంద్రమోదీతో కిషన్ రెడ్డికి సాన్నిహిత్యం ఉంది.



tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది




# మోదీ హయాంలో భారత దేశం

# సూపర్ పవర్‌గా ఎదిగింది

భారత దేశ రాజకీయ చరిత్ర గురించి అధ్యయనం చేయాలంటే నరేంద్ర మోదీకి ముందు నరేంద్ర మోదీకి తర్వాత అని చెప్పుకోవలసి వస్తుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. స్వతంత్రం వచ్చిన తర్వాత 2014 వరకు జరగని అభివృద్ధి మోదీ పాలనలో కేవలం పదేళ్లలోనే ఎన్నో రెట్లు ఎక్కువ ప్రగతి సాధించగలిగామని కిషన్ రెడ్డి వివరించారు. నరేంద్ర మోదీ విధానాల కారణంగానే దేశంలో ఉగ్రవాదం చిరునామా గల్లంతయ్యిందని ఆయన అంటున్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు దశాబ్దాల్లో దేశాన్ని భ్రష్టు పట్టిస్తే.. బిజెపి ప్రభుత్వం దేశాన్ని బలోపేతం చేసిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేకించి నరేంద్ర మోదీ పదేళ్ల పాలనలో ప్రపంచంలో భారత్ ఒక సూపర పవర్ స్థాయికి ఎదగడం మొదలైందన్నారు. ఆర్థికంగా ఎక్కడో వెనకబడి ఉండే భారత దేశం ఇపుడు అయిదవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని గుర్తు చేశారు. త్వరలోనే మూడో స్థానానికి ఎగబాకడం ఖాయమన్నారు. చైనా , పాకిస్థాన్ లకు చెక్ చెప్పిన సాహసోపేత నాయకుడు నరేంద్ర మోదీయే అన్నారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పాలన అంటేనే కుంభకోణాలు, అవినీతి కార్యక్రమాలకు మారు పేరన్నారు. మోదీ పాలనలో ఒక్కటంటే ఒక్క అవినీతి ఆరోపణ అయినా వచ్చిందా? అని ఆయన నిలదీస్తున్నారు. కరోనా సమయంలో ప్రపంచ దేశాలు అసూయ పడే రీతిలో భారత దేశం నిలిచిందని.. వ్యాక్సీన్ల తయారీలో అగ్రస్థానంలో ఉందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఎన్నో దేశాలకు భారత దేశమే వ్యాక్సీన్లను అందించి ప్రాణదానం చేసిందంటే అది మోదీ విజనే అన్నారు కిషన్ రెడ్డి. మోదీ 3-0 పాలనలో భారత దేశం మరింత వేగంగా అభివృద్ధిని సాధించి తీరుతుందన్నారు కిషన్ రెడ్డి. మోదీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని బొగ్గు గనుల రంగంలో ప్రభుత్వానికి అధిక ఆదాయం వచ్చేలా.. విద్యుత్ సంక్షోభాలకు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో పనిచేస్తానని కిషన్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు.

**త్వరలో ప్రపంచంలోనే మూడవ బలమైన ఆర్థిక శక్తిగా అవతరిస్తుందన్న కిషన్ రెడ్డి**









# బిజెపిని బలంగా నడిపించిన నాయకుడు నడ్డానే

## పార్టీ కోసం పనిచేసిన వారికే పార్టీలో పదవులన్న కిషన్ రెడ్డి



భారతీయ జనతా పార్టీకి ఎందరో దిగ్గజాలు అధ్యక్షులుగా వ్యవహరించారని.. అందులో ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా వ్యవహార శైలి బిజెపి సంప్రదాయాన్నీ సంస్కృతినీ మరంత బలోపేతం చేసేలా ఉందని తెలంగాణా బిజెపి అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు. జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడు అయిన తర్వాత పార్టీ అన్ని రాష్ట్రాల్లోనూ అద్భుత విజయాలు సాధించిందని కిషన్ రెడ్డి అన్నారు. నడ్డా నాయకత్వంలోనే తెలంగాణాలోనూ బిజెపి తిరుగులేని రాజకీయ శక్తిగా అవతరించిందన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకే పరిమితం అనుకున్న ఈశాన్య రాష్ట్రాలు నేడు బిజెపికి కంచుకోటలుగా వెలుగొందుతునానాయంటే అది నడ్డా చలవే అన్నారు కిషన్ రెడ్డి.దక్షిణాది రాష్ట్రాల్లోనూ బిజెపికి బలమైన పునాదులు వేశారని అన్నారు కిషన్ రెడ్డి.






# ఉగ్రవాదాన్ని తరిమి కొట్టారు

# శాంతి కుసుమాలు వికసింపజేశారు

## హోంమంత్రి అమిత్ షా విజన్‌తోనే శాంతి భద్రతలు బాగున్నాయన్న కిషన్ రెడ్డి



కేంద్ర హోంమంత్రిగా అమిత్ షా బాధ్యతలు తీసుకున్న తర్వాతనే దేశంలో ఉగ్రహింసకు ఫుల్ స్టాప్ పడిపోయిందన్నారు కిషన్ రెడ్డి. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థల ఆట కట్టించడంలో అమిత్ షా తీసుకుంటోన్న సాహసోపేత నిర్ణయాలు.. తిరుగులేని వ్యూహాలు కారణమన్నారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వాలు విపక్షాలపై కక్షసాధింపు చర్యలకే పరిమితం అయ్యాయన్నారు. బిజెపి పాలనలో మాత్రం ప్రతిపక్షాలపై ఒక్క దాడి కూడా జరగలేదని గుర్తు చేశారు.

దేశంలో శాంతి భద్రతల పరిరక్షణలోనూ.. నేరాల రేటు తగ్గించడంలోనూ అమిత్ షా విజయవంతం అయ్యారని కిషన్ రెడ్డి ప్రశంసించారు. గతంలో క్షణ క్షణం భయం భయంగా గడిపిన ప్రాంతాల్లోనూ నేడు ప్రజలు గుండెలపై చెయ్యేసుకుని ప్రశాంతంగా ఉండగలుగుతున్నారంటే అది



అమిత్ షా దేశానికి ఇచ్చిన మహత్తర శాంతి కానుకే అన్నారు కిషన్ రెడ్డి. మరో సారి హోంమంత్రి అయిన అమిత్ షా మరిన్ని విజయాలు సాధించాలని కిసన్ రెడ్డి ఆకాంక్షించారు.



# కిషన్ రెడ్డికి జయప్రకాష్ నారాయణ్ స్ఫూర్తి అయితే

# నాకు నరేంద్ర మోదీ దిక్సూచి

**హైందవ ధర్మాన్ని కాపాడుకోడానికే మోదీ దిశానిర్దేశనంలో కిషన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నా**



రాజకీయాలపై ఏపాటి అవగాహన లేని రోజుల్లో కిషన్ రెడ్డిని చూసి నేను స్ఫూర్తి పొందాను. యవ్వనంలో ఉన్నప్పుడు కిషన్ రెడ్డికి లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ్ స్ఫూర్తి నిచ్చారని ఆయనే చెప్పారు. నాకు రాజకీయాల్లో అడుగు పెట్టాలన్న స్ఫూర్తి ప్రధాని నరేంద్ర మోదీని చూసిన తర్వాతే వచ్చింది. దేశానికి మోదీ దిశానిర్దేశనం చేస్తే..కిషన్ రెడ్డి నాయకత్వంలో నేను తెలంగాణాలో పార్టీ కోసం కష్టపడుతున్నాను. నాలుగున్నర దశాబ్దాల పాటు ఒక సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న కిషన్ రెడ్డి వంటి నాయకులు రాజకీయాల్లో చాలా అరుదు.కిషన్ రెడ్డి వంటి నాయకుడితో పరిచయం కలగడం నా జీవితంలోనే అదృష్టకరమైన సంఘటనగా భావిస్తాను. సాటి మనిషికి సాయం చేస్తూ.. ధర్మానికి కట్టుబడి వ్యవహారాలు చేయడమనేది కిషన్ రెడ్డిని చూసే నేను నేర్చుకున్నాను. దేశం మాకేం ఇచ్చింది అని కాదు దేశానికి మనమేం ఇచ్చాం అన్నది ప్రతీ భారతీయుడు ఆలోచించాలని కిషన్ రెడ్డి చెప్పేవారు. విజయం వచ్చినా.. పరాజయం పలకరించినా కిషన్ రెడ్డి వదనంలో చిరునవ్వు చెదరదు. దాన్నే నేను అలవర్చుకున్నాను. ఎదురు దెబ్బలు తిన్నా.. విజయాలు సాధించినా ఒకేలా ఉండడం ఆయన్ను చూసే నేర్చుకున్నా. పదవులకోసం ఆయన ఏనాడూ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. పదవులే ఆయన్ను వెతుక్కుంటూ వచ్చాయి. అందుకే సామాన్య కార్యకర్త స్థాయి నుండి కేంద్ర కేబినెట్ మంత్రి స్థాయికి ఎదిగారాయన. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే కిషన్ రెడ్డిగారికి శతకోటి దండాలు. ఆయన మరిన్ని పదవులు పొందాలని.. మరింత కీర్తి గడించాలని నా ఆకాంక్ష

## యువ రాజకీయ నేతలకు దిక్సూచి కిషన్ రెడ్డి

## విలువలు గల రాజకీయాలకు ఆయనే కేరాఫ్ అడ్రస్

రాజకీయాల్లో కిషన్ రెడ్డి ది విలక్షణ శైలి. అరుదైన విలువలు ఉన్న రాజకీయ నాయకుడాయన. నేను రాజకీయాల్లో ఓనమాలు నేర్చుకున్నది కిషన్ రెడ్డి రాజకీయ వ్యవహారాలను చూసే. అసెంబ్లీలో ఆయన మాట్లాడే తీరు చాలా హుందాగా ఉంటుంది. విషయ పరిజ్ఞానంతో ఏ అంశాన్ని ఎంచుకున్నారో దానిపైనే మాట్లాడతారు తప్ప ఎవ్వరినీ తులనాడరు. ఆయన ప్రసంగాలు దారి మళ్లించరు. సుదీర్ఘ కాలం పాటు రాజకీయాల్లో కొనసాగాలంటే కిషన్ రెడ్డిలో వినయ విధేతలు, సంస్కారం , విలువలతో ఉండాలని నాకు అర్థమైంది. విజయం వచ్చినపుడు ఆయన పొంగిపోరు.. పరాజయం వచ్చినపుడు కృంగిపోరు. కష్టాల్లోనూ సుఖాల్లోనూ ఒకేలా ఉంటారు.

అది అనితర సాధ్యమైన శైలి కిషన్ రెడ్డిది. కిషన్ రెడ్డి యువ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కార్యదర్శులుగా ఇతరత్రా పదవుల్లో ఉన్న చాలా మంది వివిధ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా ఉన్నారు.కేంద్రమంత్రులుగా ఉన్నారు. వారందరికీ బాస్ గా ఉన్నత పదవిలో ఉన్నప్పుడుకూడా కిషన్ రెడ్డి అందరినీ కలుపుకుపోతూ చిరునవ్వు చెదరకుండా వ్యవహారాలు నిర్వహించేవారు. పార్టీ సిద్ధాంతాలకు, భారతీయ ధర్మానికి. సంస్క ృతి సంప్రదాయాలకు కిషన్ రెడ్డి పెద్ద పీట వేస్తారు. వాటి నుండి ఒక్క అంగుళం కూడా దారి మళ్లడం నేనెన్నడూ చూడలేదు. కిషన్ రెడ్డిని అనుసరిస్తూ ఆయన అడుగు జాడల్లో నడవడం వల్లనే సమాజంలో నేను ఎంతో కొంత ఎదిగానని గట్టిగా చెప్పగలను. ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే అద్భుత లక్షణం కిషన్ రెడ్డి సొంతం. పార్టీ సాధారణ కార్యకర్తగా ఉన్నప్పుడు ఎలా ఉన్నారో కేంద్ర మంత్రి అయిన తర్వాత కూడా అలానే ఉన్నారు.అది చాలా మందికి సాధ్యం కాదు. ఆయన హస్తవాసి కూడా చాలా మంచిది ఆయన చేతుల మీదుగా ఏదైనా ప్రారంభిస్తే అది దిగ్విజయం కావలసిందే. అంత గొప్ప నాయకుడితో నాకు పరిచయ భాగ్యం కలగడమే నాజీవితంలో నేను చేసుకున్న గొప్ప అదృష్టమని నమ్ముతాను. ఆయన ఒక సారి మా ఇంటికి వచ్చారు. నాకు కేంద్ర మంత్రి పదవి కన్నా కూడా ఆయన మా ఇంటికి రావడడే నా దృష్టిలో గొప్ప పరిణామంగా భావిస్తాను. కిషన్ రెడ్డి ఇంకా ఎన్నో ఎత్తులు ఎక్కాలి..దేశం కోసం తెలంగాణా కోసం ఆయన ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరుకుంటున్నాను. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి తెచ్చిన ఆరోగ్య శ్రీ పథకం దేశ వ్యాప్తంగా హిట్ అయ్యింది. కానీ ఆరోగ్యశ్రీ ఆలోచన మాత్రం కిషన్ రెడ్డిదే. హృద్రోగ చిన్నారుల తరపున ఉద్యమం చేసినపుడు కిసన్ రెడ్డే అందరికీ ఉచితంగా హార్ట్ సర్జరీలు చేయించాలని పట్టుబట్టి సాధించారు. దాన్ని వై.ఎస్.ఆర్. కూడా మెచ్చుకున్నారు. కిషన్ రెడ్డి గొప్ప విజన్ కి ఇదొక ఉదాహరణ మాత్రమే. ఇపుడు కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఇటువంటి వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టాలని భారత పౌరుడిగా కోరుతున్నాను. అదే విధంగా తెలంగాణా ప్రగతికి ఆయన మరింతగా దోహదపడాలని తెలంగాణా వాదిగా ఆకాంక్షిస్తున్నాను.



# ముందుండీ శ్రేణులను నడిపిస్తారు

## సిద్ధాంతమైనా..ఆదేశమైనా తాను పాటించి ఇతరులకు సూచిస్తారు

రాజకీయాల్లో ఓ మాదిరి హోదా అందుకుంటే చాలు చాలా మంది నేతలు తాము పనిచేయడం మానేస్తారు. అందరి చేత పనిచేయించాలని చూస్తారు. కేవలం పెత్తనం కోసమే చాలా మంది నేతలు ప్రాధాన్యతనిస్తారు. కానీ కిషన్ రెడ్డి దానికి పూర్తిగా భిన్నం.ఆయన తన సహచరులకు కానీ..పార్టీ కార్యకర్తలకు కానీ..శ్రేణులకు కానీ ఏదైనా పని చెప్పదలచుకుంటే ముందుగా ఆ పనిని తాను చేసి చూపిస్తారు. ఒక నిబంధనో సిద్ధాంతమో కార్యకర్తలకు చెప్పాల్సి వస్తే ముందుగా తాను



దాన్ని ఆచరించి మీరు కూడా ఇలానే చేయాలని సూచిస్తారు. కింది స్థాయి కార్యకర్త అయినా తనతో పాటు పదవుల్లో ఉన్న నేతలయినా కిషన్ రెడ్డి ఒకే విధమైన గౌరవం ఇస్తారు. టీమ్ వర్క్ తోనే ఏదైనా సాధ్యమని నమ్ముతారాయన. ఏ విజయం వచ్చినా ఇది నా విజయమని ఆయన ఎన్నడూ చెప్పడం నేను చూడలేదు. ఇది మా సమష్టి విజయమని చెబుతారు. కార్యకర్తలు సాధించిన విజయమని విజయాన్ని వారి ఖాతాలో వేస్తారు. అంతే కానీ తన గొప్పతనాన్ని చాటుకునే ప్రయత్నం పొరపాటున కూడా చేయరు. ఇటువంటి నాయకత్వ లక్షణం చాలా అరుదుగా చూస్తా. నేను బిజెపిలో చాలా మంది అగ్రనేతలను దగ్గరగా గమనిస్తూ ఉంటాను.. కిషన్ రెడ్డిలో ఉన్న ఈ అరుదైన లక్షణాన్ని నేను చాలా మందిలో చూడలేదనే చెబుతాను. ఉద్యమం చేసినా.. ఆందోళనలు చేపట్టినా పోలీసులకు తానే ఎదురుగా నిలబడి ఉద్యమాలను ముందుండీ నడిపిస్తారు. అంతే కానీ కార్యకర్తలను ముందుకు నెట్టి ఆయన వెనక ఎక్కడో ఉండి షోలు చేయరు. అందుకే కిషన్ రెడ్డి ఏ కార్యక్రమానికి అయినా పిలుపునిచ్చారంటే పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఉరకలు వేస్తూ అందులో పాల్గొంటారు. అందుకే అవి విజయవంతం అవుతాయి.

**అణువణువునా పార్టీ సిద్ధాంతాన్నే నింపుకున్న నాయకుడుతాను**

సాధించిన విజయాలన్నీ పార్టీ ఆశీస్సులతోనే సాధ్యమయ్యాయని చెప్పే వినమ్రుడు బిజెపి కార్యాలయానికి మామూలు విద్యార్థిగా వచ్చి పోయే రోజుల నుండి కేంద్ర మంత్రి పదవిని అందుకున్న స్థాయి వరకు ఎదిగిన కిషన్ రెడ్డి తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఏనాడూ ఏ విజయాన్నీ తనదిగా చెప్పుకోలేదు. దేశం కోసం హిందూ సమాజంకోసం భారతీయ జనతా పార్టీ రూపొందించుకున్న సిద్ధాంతాలను మనసా వాచా కర్మేణా నమ్మి ప్రేమించి అణువణువునా జీర్ణించుకున్న నిష్కలంక పార్టీ నాయకుడు కిషన్ రెడ్డి. తన రాజకీయ జీవితంలో ఏ విజయమైనా సరే అది పార్టీ సిద్ధాంతం సాధించిన విజయమని సగర్వంగా చెబుతారు. సంబరాలు చేసుకుంటారు. పార్టీ జెండాను గుండెల్లో



పెట్టుకుంటారు. ఏ రాజకీయ పార్టీ అయినా సరే నేతలకన్నా పార్టీయే పెద్దదని నమ్మే నాయకుడు కిషన్ రెడ్డి. ఢిల్లీకి రాజు అయినా ఒక అమ్మకు బిడ్డే అంటారు కిషన్ రెడ్డి. తాను కేంద్రమంత్రి అయినా ముందుగా తానొక బిజెపి కార్యకర్తనని ఆనందంగా చెబుతారు. కిషన్ రెడ్డి వంటి నేతలు ఉన్నారు కాబట్టే బిజెపి తెలంగాణాలో అధికారం దిశగా అడుగులు వేస్తోందనిపిస్తోంది. 2028 ఎన్నికల నాటికి తెలంగాణాలో కాషాయం జెండా ఎగరడం ఖాయం. అందులో కిషన్ రెడ్డి పాత్ర అత్యంత కీలకం అని నేను నమ్ముతున్నాను.



**-జీవేందర్ రెడ్డి, బిజెపి నాయకుడు**

## నన్ను అరేయ్ ఒరేయ్ అని ప్రేమగా పిలిచే

# ఒకే ఒక్క నాయకుడు కిషన్ రెడ్డి

**సాధారణ కార్యకర్త స్థాయి నుండి కేబినెట్ మంత్రి వరకు స్వయంకృషితో ఎదిగిన నాయకుడు**



కిషన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఆరంభం నుంచి ఇప్పటి వరకు అదే అంకిత భావం..అదే చిత్త శుద్ధి తో పనిచేస్తున్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఆయన స్వభావం రేపటి తరం కార్యకర్తలకు ఆదర్శం. క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచిన కిషన్ రెడ్డి కఠోర శ్రమతో పార్టీని బలోపేతం చేశారు. సామాన్య కార్యకర్తగా పార్టీలో అడుగుపెట్టిన ఆయన ఒక్కో మెట్టు ఎక్కుతూ కేంద్ర మంత్రి పదవిని అందుకునే స్థాయికి ఎదిగారు. ఆయన యువ మోర్చా నాయకుడిగా ఉన్నప్పుడు కానీ విద్యార్థి పరిషత్ లో కానీ నాలాంటి ఎందరో కార్యకర్తలకు దిశానిర్దేశనం చేసి వారి ఎదుగుదలలో కీలక పాత్ర పోషించారు. నన్ను అరేయ్ ఒరేయ్ అని ఆప్యాయంగా పిలిచి వెన్నుతట్టే ఏకైక నాయకుడు కిషన్ రెడ్డే. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోనూ ఆ తర్వాత తెలంగాణాలోనూ బిజెపి బలోపేతానికి ఎంతగానో కృషిచేశారాయన. ఈ క్రమంలో ఎందరో నాయకులను తయారు చేశారు. తెలంగాణా ఉద్యమ సమయంలో పోరు యాత్రతో జనంలోకి వెళ్లడమే కాదు పార్లమెంటులో తెలంగాణా బిల్లుకు బిజెపి మద్దతు పలికేలా పార్టీ కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించడంలో కిషన్ రెడ్డి ముఖ్య భూమిక వహించారు.ఆయన నాయకత్వంలో పనిచేయడానికి కార్యకర్తలు ఉత్సాహంగా ఉంటారు. ఎందుకంటే ఎలాంటి పోరాటం అయినా మీరు చేయండి నేను చూసుకుంటా అని భరోసా ఇస్తారాయన. కిషన్ రెడ్డి మును ముందు మరిన్ని కీలక పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నాను. కొంతమంది వల్ల పదవులకు గౌరవం పెరుగుతుంది. కిషన్ రెడ్డి అటువంటి అరుదైన నాయకులు.

**-బండి సంజయ్, తెలంగాణా బిజెపి మాజీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి**







ఎంత ఎదిగినా కిషన్ రెడ్డి నిండు కుండలా తొణకరు. బెణకరు. ఆయన సౌమ్యుడు.. రాజకీయ ప్రత్యర్థులను గట్టిగా విమర్శించలేరు కొందరు అంటూ ఉంటారు. వారందరికీ తెలియనిది ఏంటంటే కిషన్ రెడ్డి నీటి వంటి వారు. నీటిని ఏ పాత్రలో పోస్తే ఆ ఆకారంలో ఉంటుంది. కిషన్ రెడ్డి కూడా అంతే. ఆయన ఏ పదవిలో ఉంటే దానికి తగ్గట్లే హుందాగా ఉంటారు.

## కిషన్ రెడ్డి కేవలం సౌమ్యుడే కాదు

# అవసరమైతే ఆయనే ఓ సునామీ

### మోదీ సారథ్యంలో కిషన్ రెడ్డి నాయకత్వంలో బిజెపి అద్భుతాలు సృష్టించడం ఖాయం

ఆయనలోని హుందాతనాన్ని సంస్కారాన్ని చేతకాని తనం అని ఎవరైనా అనుకుంటే వారు పొరబడినట్లే. ఎందుకంటే కిషన్ రెడ్డి ఎంత సౌమ్యుడో అవసరమైతే అంత సునామీలా రాజకీయ ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేసే సత్తా ఆయనలో దాగి ఉంది. ఎంత సీనియర్ నాయకుడు అయినా కిషన్ రెడ్డి సామాన్య కార్యకర్తను కూడా ఎంతగానో గౌరవిస్తారు. అంత నిరాడంబరంగా ఉంటారు. కిషన్ రెడ్డి వంటి నిష్కలంక నిష్కల్మష రాజకీయ నాయకులు చాలా అరుదుగా ఉంటారు. అటువంటి నాయకులతో కలిసి పనిచేయడమే ఒక గొప్ప అనుభూతిగా భావిస్తాను. అది మావంటి నేతలకు కూడా గొప్ప వరమే అని అనుకుంటాను.

**ధర్మపురి అరవింద్, నిజామాబాద్ ఎంపీ**



యువ మోర్చా రాష్ట్ర నాయకుడిగా..జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఎమ్మెల్యే స్థాయి నుండి ఎంపీ అయ్యారు..పార్టీ అధ్యక్షుడయ్యారు..కేంద్ర మంత్రి పదవినీ అందుకున్నారు. ఈ పదవులన్నీ కూడా కిషన్ రెడ్డి పనితీరుకు నిదర్శనాలే. ఏ పదవీ

## కిషన్ రెడ్డి వంటి గొప్ప నాయకులు

# బిజెపి వంటి పార్టీలోనే ఉంటారు

### దశాబ్దాల తరబడి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నేత కిషన్ రెడ్డి

విలువలు గల రాజకీయాలకు...సైద్ధాంతిక నిబద్ధతకు మారు పేరు భారతీయ జనతా పార్టీ. క్రమశిక్షణ పునాదులపై ఒక్కో మెట్టు ఎదుగుతూ వచ్చిన పార్టీ ఇది. ఇటువంటి పార్టీలోనే కిషన్ రెడ్డి వంటి గొప్ప నాయకులను చూడగలం. పార్టీలో కిషన్ రెడ్డితో నాది ఎంతో విలువైన అనుబంధం. పార్టీ గీసిన గీత దాటకుండా నాలుగు దశాబ్దాల పాటు నడుచుకోవడం మామూలు విషయం కాదు. బిజెపిలో కిషన్ రెడ్డి అటువంటి అద్భుత మైన ఘనతనే సాధించారు. ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూనే..పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఆ పోరాటాలను ముందుకు తీసుకెళ్లి నాయకుడు కిషన్ రెడ్డి. పార్టీలో ఎందరో యువ కార్యకర్తలను తీర్చి దిద్దారు కిషన్ రెడ్డి. విలువలతోనే ఒక్కో మెట్టు ఎక్కారు. సాధారణ కార్యకర్త స్థాయి నుండి



ఆయనకు ఊరికే రాలేదు. పదవుల వెంట ఆయన పడలేదు. పదవులే ఆయన్ను వచ్చి వరించాయి.ఆయనతో నాకున్న అనుబంధం మాటల్లో వర్ణించలేనిది. ఆయన మరిన్ని విజయాలు పదవులు అందుకోవాలని నా కోరిక.

**కె. లక్ష్మణ్, బిజెపి మాజీ అధ్యక్షుడు**

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in

# అమెరికా పర్యటనలోనే
# కిషన్ రెడ్డి ప్రతిభ మోదీకి తెలిసి ఉంటుంది

## ఎమ్మెల్యే టికెట్ ఆశించే స్థాయి నుండి మనమే టికెట్లు ఇచ్చే రోజు వస్తుందని కిషన్ అన్నారు



1981 నుండి బిజెపిలో కిషన్ రెడ్డి నేను కలిసి పనిచేస్తున్నారు. సుదీర్ఘ రాజకీయ బంధంతో పాటు స్నేహబంధం ఉంది మా మధ్య. అమెరికా ప్రభుత్వం పిలుపు మేరకు దేశం నుండి ముగ్గురు యువ రాజకీయ నేతలను అమెరికా పంపారు అడ్వాణీ. ఆ ముగ్గురిలో కిషన్ రెడ్డి నరేంద్ర మోదీ కూడా ఉన్నారు. అప్పుడే కిషన్ రెడ్డి లోని క్రమశిక్షణ, అంకిత భావం,చిత్తశుద్ధిని నరేంద్ర మోదీ గుర్తించి ఉంటారు. నిజానికి అమెరికా పర్యటనకు వెళ్లడానికి కిషన్ రెడ్డి వెనుకంజ వేశారు. ఆయన తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో ఆయన వెళ్లకూడదనుకున్నారు. అయితే పార్టీ కోసం వెళ్లాల్సిందే అని నేను పట్టుబట్టి కిషన్ రెడ్డికి నూరిపోశాను. మొత్తానికి ఆయన వెళ్లారు. ఆ తర్వాత ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం వచ్చింది కిషన్ రెడ్డికి. ఓ సందర్భంలో కిషన్ రెడ్డితో మనం ఎమ్మెల్యేగా పోటీచేసే పరిస్థితి వస్తుందంటావా అని నేను అన్నాను. దానికి కిషన్ ఏమన్నారంటే మనం టికెట్లు ఆశించే పరిస్థితి నుండి మనమే పది మందికి టికెట్లు ఇచ్చే రోజు కచ్చితంగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అదే భవిష్యత్తులో నిజం అయ్యింది. ఆయన పార్టీ అధ్యక్షుడయ్యారు. ఆయన నాయకత్వంలో నేను కూడా వివిధ పదవుల్లో బాధ్యతలు చేపట్టాను. మాకు అప్పట్లో పార్టీని బలోపేతం చేయాలన్న భావన మాత్రమే ఉండేది. పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తుందని మేం ఊహించలేదు. ధర్మానికి కట్టుబడి విలువలకు కట్టుబడి పార్టీకోసం పనిచేయాలని మాత్రమే మేంఅనుకునే వాళ్లం. క్రమశిక్షణ..అంకితభావాల కారణంగానే కిషన్ రెడ్డి ఈ స్థాయికి ఎదిగారు. తనకి ఎంత కష్టం వచ్చినా ఎవరికీ చెప్పుకోరాయన. తన మనసులోనే దాచి పెట్టుకుంటారు. ఎదుటి వారి సమస్యలు విన్నప్పుడు నేను చేస్తా అని భరోసాలు ఇవ్వరు..చాపకింద నీరులా సాయం చేసేయడం కిషన్ రెడ్డి ప్రత్యేకత. పదవులు ఆశించకుండా నిజాయితీగా పనిచేస్తే పదవులు వాటంతట అవే మనల్ని వెతుక్కుంటూ వస్తాయనడానికి కిషన్ రెడ్డి రాజకీయ జీవితమే తిరుగులేని నిదర్శనం. యువ నాయకులకు ఇదే తిరుగులేని పాఠం.



**- కొంపల్లి మోహన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు**



# ప్రజాసమస్యల పరిష్కారమే కిషన్ రెడ్డి అజెండా

## బిజెపి శ్రేణులకు సౌమ్యాన్నీ..సంస్కారాన్నీ వారసత్వంగా ఇచ్చిన నాయకుడు



కిషన్ రెడ్డి నేనూ రాజకీయాల్లో సమాంతరంగా కొనసాగుతూ వచ్చాం.2004 నుండి 2018 వరకు ఇద్దరం కూడా ఓటమి అన్నదే ఎరుగకుండా గెలుస్తూ వచ్చాం. బిజెపి శాసన సభాపక్ష నేతగా కిషన్ రెడ్డి లెక్కకు మించిన సంఘాలు, సామాజిక వర్గాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు తీసుకు వచ్చేవారు. ఒక్క నాయకుడు అన్ని విజ్ఞాపన పత్రాలా? అని ఓ సారి నేను సరదాకి అన్నాను. దానికి కిషన్ రెడ్డి ఏమన్నారంటే.. ఇందులో ఒక్కటి కూడా వ్యక్తిగత సమస్య లేదండీ..ఇవి ప్రజలకు సంబంధించిన సమస్యలు కాబట్టే పరిష్కారంకోసం తెచ్చా అని చిరునవ్వుతో చెప్పారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల పరిష్కారాన్నిఅజెండాగా చేసకున్న నాయకుడాయన. కేంద్ర మంత్రి అయిన తర్వాత ఆయన సికింద్రాబాద్ లోక్ సభ నియోజక వర్గంలో తన హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు..సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ ఓ పుస్తకాన్ని విడుదల చేశారు. అది చూసిన తర్వాత ముంజేతి కంకణానికి అద్దం అవసరమా అనిపించింది నాకు. నిరంతం సమాజానికి ఏదో ఒకటి చేయాలని పరితపించే కిషన్ రెడ్డి తాను చేసిన పనులు చెప్పుకోవలసిన అవసరమే లేదు. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలందరిపైనా ఉంది. ఎందుకంటే సికింద్రాబాద్ నియోజక వర్గం అంటేనే చైతన్యానికి మారు పేరు. అక్కడ ఏ నాయకుడు ఏం చేశారో ప్రతీ ఒక్కరికీ తెలుసు.మూడేళ్లుగా ఆయన్ని మరింత దగ్గరగా చూస్తున్నాను. అర్ధరాత్రి అపరాత్రి అని లేకుండా టెన్షన్ లో కార్యక్రమాలు చేసుకుపోవడం కరెక్ట్ కాదనిపించింది. ఇంత ఒత్తిడిలో బిజీ షెడ్యూల్ లో పనిచేస్తే నాణ్యమైన ఫలితాలను ఇవ్వలేమని కిషన్ రెడ్డికి చెప్పాను. ఒక్క సికింద్రాబాదే కాదు ప్రధాని నరేంద్ర మోదీ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు విశ్వాసాలను కిషన్ రెడ్డి భుజాలమీద పెడితే సంతోషంగా ఆ బాధ్యతలు నిర్వర్తించి చూపారు. సెవెన్ సిస్టర్స్ గా చెప్పుకునే ఈశాన్య రాష్ట్రాల్లో ఒక్కప్పుడు బిజెపికి చిరునామా ఉండేది కాదు. అక్కడ అశాంతితో అల్లకల్లోలంగా ఉండేది. ఆ సెవెన్ సిస్టర్స్ బాధ్యతను కిషన్ రెడ్డికి అప్పగించిన తర్వాత ఆ రాష్ట్రాల్లో శాంతి కుసుమాలు వికసించాయి. ఒకదాని తర్వాత మరో రాష్ట్రంలో బిజెపి జెండా రెప రెప లాడింది. అంత విజయవంతమైన నాయకుడు కిషన్ రెడ్డి.ఆయనకు కులాలు లేవు మతాలు లేవు ప్రాంతాలు లేవు ఎవరికి ఏ సమస్య వచ్చినా అది తన సమస్యే అనుకుంటారు. పార్టీకి సౌమ్యాన్నీ..సంస్కారాన్నీ నేర్పిన కిషన్ రెడ్డి వంటి నాయకులు అరుదుగా వస్తూ ఉంటారు.

ఈటల రాజేందర్, బిజెపి సీనియర్ నేత,
మల్కాజగిరి ఎంపీ ,మాజీ మంత్రి

tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

# బిజెపి కార్యకర్తగా ఎలా ఉండేవారో

# కేంద్ర మంత్రి అయినా అలాగే ఉన్నారు

**విజయం వచ్చినపుడు పొంగిపోలేదు..**

**పరాజయం పలకరించినపుడు కృంగిపోలేదు**

కిషన్ రెడ్డితో నా అనుబంధానికి 44 ఏళ్లు. 1980లో ఇద్దరం ఇంచుమించు ఒకేసారి భారతీయ జనతాపార్టీలో చేరాం. అప్పట్నుంచీ ఇప్పటి వరకు అదే అనుబంధం..అదే స్నేహం కొనసాగుతోంది. మామూలు కార్యకర్తగా చేరిన కిషన్ రెడ్డి చాలా చురుగ్గా పనిచేసేవారు. నిజాయితీగా నిబద్ధతతో ఉండేవారు. అందుకే అంచెలంచెలుగా ఒక్కో మెట్టు ఎక్కి ఉన్నత శిఖరాన్ని



అధిరోహించారు.రంగారెడ్డి జిల్లా యువ మోర్చా నాయకుడిగా ఉన్నప్పుడు మా గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కోసం కిషన్ రెడ్డి వచ్చారు. అప్పట్లో మా ఊరిలో ముగ్గురు నలుగురం మాత్రమే బిజెపి లో ఉండేవాళ్లం. ఆ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడంలో పార్టీలో దిగ్గజ నేతల





దిశానిర్దేశనంలో కిషన్ రెడ్డి అహోరాత్రులూ శ్రమించారు. పార్టీని ఈ స్థితికి తీసుకు రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 44ఏళ్ల క్రితం ఎంత సింపుల్ గా ఉండేవారో..కేంద్రమంత్రి అయిన తర్వాత కూడా అంతే సింపుల్ గా ఉండగలగడం కిషన్ రెడ్డికి మాత్రమే సాధ్యమైన గొప్ప నిరాడంబరత అనిపిస్తుంది నాకు. ఆయనకు కుల మతాలు లేవు. ఎవరొచ్చి ఏ సమస్య చెప్పుకున్నా వెంటనే దాని పరిష్కారం కోసం ప్రయత్నించేవారు. ఆయనలోని నిజాయితీని చూసి పార్టీలోని సీనియర్లు ఆయన్ను ప్రేమించేవారు. పదవులకోసం ఆయన ఏనాడూ ప్రయత్నించలేదు. నాకీ పదవి కావాలని కానీ.. ఎమ్మెల్యే టికెట్ కావాలని కానీ ఆయన అడగలేదు. టికెట్లు అయినా పదవులు అయినా పార్టీ నాయకత్వమే ఆయన్ను పిలిచి మరీ ఇచ్చింది. ఆయన మరిన్ని ఎత్తులు ఎక్కాలని మరింత కీర్తి గడించాలని ప్రాణమిత్రుడిగా ఆకాంక్షిస్తున్నాను.

**మల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు**



విగ్రహ తయారీ కోసం దేశ వ్యాప్తంగా ఇనుము, ఇతరత్రా సామానులు సేకరించాలని తలపెట్టినపుడు కిషన్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా నేను కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నాను. కష్టపడి పనిచేసుకుంటూ పోతే పదవులు వాటంతట అవే వస్తాయనడానికి కిషన్ రెడ్డిని మించిన నిదర్శనం మరోటి అవసరం లేదు. కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి మరిన్ని విజయాలు సాధించి.. దేశానికి మరింత మేలు

# కిషన్ రెడ్డి సారథ్యంలో నేనూ పనిచేశాను

## పార్టీ సిద్ధాంతానికి కట్టుబడిన నిఖార్సయిన నాయకుడు కిషన్ రెడ్డి

నేను బిజెపి శాసన సభా పక్ష నాయకుడిగా ఉన్నప్పుడు కిషన్ రెడ్డి పార్టీలో చురుగ్గా ఉండేవారు. మా కన్నా బాగా జూనియర్ అయినా పార్టీ పట్ల అంకితభావంతో పనిచేసే ఆయన తీరు నన్ను బాగా ఆకట్టుకుంది.బిజెపిలో కులాలు, వ్యక్తులు, ప్రాంతాలు ముఖ్యం కాదు. నేను కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర, తమిళనాడు గవర్నర్లుగా పనిచేశాను. అయితే నా మాతృభూమి అయిన తెలంగాణాలో కిషన్ రెడ్డిని బిజెపి అధ్యక్షుణ్ని చేసినపుడు ఆయన ఆదేశాలకు అనుగుణంగా పనిచేశాను అప్పట్లో సర్దార్ వల్లభాయ్ పటేల్



చేయాలని ఆశీర్వదిస్తున్నాను.

సి.హెచ్. విద్యాసాగరరావు,
మాజీ గవర్నర్,
బిజెపి సీనియర్ నేత

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in



# పార్టీ మాకేమిచ్చిందన్నది కాదు క్వెశ్చన్

## పార్టీకి మనమేం ఇచ్చాం అన్నది పాయింట్

## భారత ధర్మాన్ని పరిరక్షించే బిజెపితోనే మా జీవన ప్రస్థానం- భరత్ సింహారెడ్డి

నాకు లోకం పోకడ తెలియన సమయంలోనే నా తండ్రి చంద్రారెడ్డి లోకాన్ని వీడారు. తుది శ్వాస వరకు బిజెపి సిద్ధాంతాలకు అనుగుణంగానే నా తండ్రి పనిచేశారు. నా తండ్రి మరణంతో ఆయన బాధ్యతలను నా భుజాలకెత్తుకున్న నేను ఆయన సిద్ధాంతాలకూ వారసుడిగా ఉండాలనుకున్నాను. బిజెపిలో నా తండ్రి తర్వాత తండ్రి వంటి వారు కిషన్ రెడ్డి. బిజెపి సిద్ధాంతంకోసం కిషన్ రెడ్డి ఎంతగా కష్టపడి పనిచేస్తారో గమనిస్తూనే ఉన్నాను. నా తండ్రి ఆశయాలు సాధించాలంటే కిషన్ రెడ్డి వంటి గొప్ప నాయకుల సారథ్యంలో పనిచేయాలని అప్పుడే నిర్ణయించుకున్నాను. నా తండ్రి మరణం తర్వాత వివిధ రాజకీయ పార్టీల నేతలు తమ తమ పార్టీల్లో చేరమని నాకు ఆఫర్లు ఇచ్చాయి. వారి పార్టీల్లో చేరితే పదవులు ఇస్తామని అన్నారు. అయితే





పదవులకన్నా బిజెపి కార్యకర్తనన్న పదవే గొప్పదని చాటి చెప్పిన కిషన్ రెడ్డి స్ఫూర్తితో నేను పక్క చూపులు చూడలేదు. ఏ రాజకీయ పార్టీలోనూ చేరలేదు. నన్ను ఆహ్వానించిన వారికి మర్యాద పూర్వకంగా నమస్కారం చేసి.. పార్టీ మారలేనని చెప్పానంతే. ఇతర పార్టీల నేతల్లా బిజెపి నేతలు పదవులకోసం పార్టీలు మార్చరని నా తండ్రి చెప్పేవారు. పదవి ఉన్నా లేకపోయినా కిషన్ రెడ్డి వంటి దిగ్గజ నేతలు బిజెపిని వీడలేదు. వారి అడుగుజాడల్లోనే నేను కూడా బిజెపి కోసం జీవితాంతం అంకిత భావంతో పనిచేయాలని భావిస్తున్నాను. కిషన్ రెడ్డి మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

--భరత్ సింహారెడ్డి, బిజెపి నేత

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

# ఎంత ఉన్నత పదవిలో ఉన్నా సాధారణ కార్యకర్తలతో కలిసిపోయే నిరాడంబరుడు

**పదవిలో ఉన్నా లేకున్నా దేశ వ్యాప్తంగా ఆయనకున్న ఆదరణ మామూలుది కాదు**

**యువ మోర్చా నుంచే ఆయన ఆదర్శ నాయకత్వంలో పనిచేశాను- విక్రమ్ రెడ్డి**



నిజమైన నాయకులు అధికార దర్పాన్ని ప్రదర్శించరు. అటువంటి ఆదర్శనాయకత్వానికి నిలువెత్తు నిదర్శన కిషన్ రెడ్డే. నేను విద్యార్థి దశలో ఉన్నప్పటి నుండి కిషన్ రెడ్డిని అనుసరిస్తూనే ఉన్నాను. ఆయన యువ మోర్చా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆయన ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాను. తాను ఎంత ఉన్నత పదవిలో ఉన్నా కిషన్ రెడ్డి కింది స్థాయి సామాన్య కార్యకర్తలతో కలిసి పోయి చిరునవ్వుతో పనిచేస్తారు. అటువంటి నాయకులు అరుదుగా ఉంటారు. ఇపుడంటే ఆయన ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచి రెండు సార్లు కేంద్ర మంత్రి పదవిని అందుకున్న సీనియర్ నేతగా అందరూ సెల్యూట్ చేస్తారు. కానీ ఓ సారి ఆయన ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాత ఆయనతో పాటు నేను కాశీకి వెళ్లాను. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రులు కానీ..అక్కడి బిజెపి సీనియర్ నేతలు కానీ కిషన్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన తీరు చూసి నేను ఆశ్చర్యపోయాను. అప్పటికే కిషన్ రెడ్డి దేశ వ్యాప్తంగా ఆదరణ సంపాదించుకున్నారని అప్పుడే నాకు తెలిసింది. కిషన్ రెడ్డి ఒక్కో మెట్టు ఎక్కిన తీరును దగ్గరగా చూసిన కార్యకర్తనునేను. ఆయన్నే ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జాడల్లో పార్టీ కోసం పనిచేయాలన్నదే నా లక్ష్యం. ఏబీవీపీ నుండి పనిచేసిన అనుభవంతో పాటు పార్టీ సిద్దాంతంపై నాకు స్పష్టమైన అవగాహన ఉంది..కిషన్ రెడ్డి వంటి గొప్ప నాయకుల ఆదర్శ నాయకత్వం అండగా ఉంది. నేను పడాల్సిన కష్టాన్ని నేను పడి పార్టీలో ఎదుగుతూ చుట్టూరా ఉన్న సమాజానికి సేవ చేయాలని ఉంది. మామూలు కార్యకర్తగా ఉన్నప్పుడు ఆయన ఎంత కష్టపడేవారో.. కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడూ అంతే కష్టపడతారు. అదే ఆయన ప్రత్యేకత. ఆయన్నుంచి అటువంటి మంచి లక్షణాలు నేర్చుకుంటూ ఎదగాలన్నది నా కల. ఆయన యువ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అంతర్జాతీయ సదస్సు ఒకటి నిర్వహించారు. అందులో పాల్గొనే అవకాశం రావడం నా జీవితంలోనే మర్చిపోలేని అదృష్టంగా భావిస్తాను. ఎమ్మెల్యే కాక ముందు. ఎమ్మెల్యే అయిన తర్వాత ఎలా ఉన్నారో.. కేంద్ర మంత్రి అయినా ఆయన అలానే ఉన్నారు. వీసమెత్తు గర్వం. లేదు. అదే నిబద్ధత. అదే నిరాడంబరత. ఆయన తెలంగాణా కు చెందిన వారు కావడం నాకు మరింత గర్వంగా అనిపిస్తుంది.



విక్రమ్ రెడ్డి, బిజెపి నేత


S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
www.Sandeshtv.in








BJP












మార్గం దాటేవాడు సమర్థుడు
మార్గం చూపించేవాడు నాయకుడు
ఆయనే మా కిషన్ రెడ్డి అన్న...
సర్గారి జీవేందర్ రెడ్డి
AKSHAYA DEVELOPERS
AD
tv
SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది
అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405